మా కలం - సామాన్యుడి బలం
స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



Dr. DAMA VIJAYKUMAR B.A., LLB
EDITOR
SWARNA SAGARAM TELUGU DAILY

AP State General Secretary
MALAMAHANADU

AP State Joint Secretary
National Consumer Right Commission

Founder & Chairman
Swarna Sagaram Foundation

9440352036
9666038944
vkdvijay09@gmail.com



మా కలం - సామాన్యుడి బలం

# స్వర్ణసాగరం

www.swarnasagaram.in జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 06 | పేజీలు : 63 | ఎడిటర్ : డా.దామా విజయ్ కుమార్ | శుక్రవారం 28 ఫిబ్రవరి 2025 | వెల : 2-00


# ఉగాదికి పీ4 విధానం



**అట్టడుగు ప్రజలకు సంపన్న కుటుంబాల తోడ్పాటు**

**ఆగస్టు కల్లా 5 లక్షల కుటుంబాల ధృవీకరణ పూర్తి**

**ముందుగా నాలుగు గ్రామాల్లో పైలెట్ ప్రాజెక్టు.. అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు**

స్వర్ణసాగరం అమరావతి

అట్టడుగున ఉన్న పేదల సాధికారత కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తు న్న పీ4 కార్యక్రమానికి ఉగాది నుంచి శ్రీకారం చుడుతోంది. పేదలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు పీ4 విధానాన్ని ప్రవేశ పెడుతోంది. రాష్ట్ర ప్రభు త్వం ప్రస్తుతం వివిధ వర్గాలకు అందిస్తున్న పథకాలకు అదనం గా ఈ కార్యక్రమం ద్వారా అట్ట దుగున ఉన్న వారికి మరింత చేయూతను ఇచ్చే ప్రయత్నం చేస్తోంది. దీనికి సంబంధించి 'పీ4, ఫ్యామిలీ ఎంపవర్‌మెంట్ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్' పైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు గురువారం ఉండ వల్లి నివాసంలో శాఖపరమైన సమావేశాన్ని నిర్వహించారు. సంపదలో పైవరుసలో ఉన్న కుటుంబాలు సమజంలో అట్టడుగున ఉన్న కుటుంబాలకు, మద్దతుగా నిలబడటమే పీ4 విధానం యొక్క ముఖ్య ఉద్దేశం కావాలని ముఖ్యమంత్రి అధికారులకు చెప్పారు. ఇందుకు నిర్మాణాత్మక, స్థిరమ్మైన విధానం ఉండాల్సిన ఆవశ్యకతను ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన పీ4 విధానం ఈ ఉగాది నాటికి కార్యరూపం దాల్చేందుకు సన్నాహాలు చేస్తున్నట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. మొదటగా రాష్ట్రంలోని 4 గ్రామాల్లో పీ4 విధానాన్ని - మిగతా3లో





## మైతీలు వెనక్కి తగ్గారా ?

- మణిపూర్ గవర్నర్‌కు ఆయుధాలు అప్పగింత !
- మణిపూర్‌లో కొన్నాళ్లుగా రెండు తెగల మధ్య ఘర్షణ చోటుచేసుకుంటున్న విషయం తెలిసింద
- రాష్ట్రంలోని ఆరు జిల్లాల్లో 104 తుపాకులను, మందుగుండు సామాగ్రిని ప్రభుత్వానికి సరెండర్ చేసినట్లు తెలుస్తోంది.
- గవర్నర్ భల్లాకు అరంబై తెంగోల్ ఓ మెమోరండంను సమర్పించింది
- మెజారిటీ మైతీ వర్గానికి ఎస్టీ స్టాటస్ ఇవ్వాలని ఆ లేఖలో డిమాండ్



## పిల్లులకీ బర్డ్ ఫ్లూ.. నెక్స్ మనుషులకేనా?

- పిల్లులలో ఏవియన్ ఇన్ఫ్లుఎంజా వైరస్ తొలి కేసు
- తాజాగా పిల్లికి బర్డ్ ఫ్లూ సోకిన కేసు మధ్యప్రదేశ్‌లోని చింద్వారా జిల్లాలో వెలుగు చూసింది
- పిల్లులకు సోకిన ఈ వైరస్.. మనుషులకు కూడా సోకుతుందేమోనని ఆందోళనలు

# ఏపీలో అతిపెద్ద కెరీర్ ఫెయిర్



- 49 టాప్ కంపెనీలు.. 10,000ం ఉద్యోగాలు
- విశాఖ గీతం యూనివర్సిటీలో మార్చి 5,6 తేదీల్లో కెరీర్ ఫెయిర్
- నాస్కామ్, ఏపీ ప్రభుత్వం సంయుక్తంగా కెరీర్ ఫెయిర్ నిర్వహణ
- 10వేల మంది యువతీ, యువకులకు ఉద్యోగ అవకాశాలు
- కెరీర్ ఫెయిర్ పోస్టర్‌ను ఆవిష్కరించిన మంత్రి నారా లోకేశ్

స్వర్ణసాగరం ఇంటర్నెట్ డెస్క్:

విశాఖపట్నం గీతం యూనివర్సిటీలో మార్చి 5, 6 తేదీల్లో నాస్కామ్, ఏపీ ప్రభుత్వం సంయుక్తంగా కెరీర్ ఫెయిర్ నిర్వహించనున్నారు. ఈ కెరీర్ ఫెయిర్‌లో ఐటీ, ఐటీఈఎస్ 49 కంపెనీలతో యువతీ, యువకులకు సుమారు 10వేల ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ఆవిష్కరించారు. 2024, 2025లో ఉత్తీర్ణులైన నిరుద్యోగ యువతీ, యువకులు రిజిస్ట్రేషన్ చేసుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా మంత్రి పిలుపునిచ్చారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో నాస్కామ్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ ఉప్మిత్ సింగ్, - మిగతా3లో



# ప్రజలు, దేవుడు.. అంతా చూసున్నారు

**వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పోసాని భార్య కుసుమలతను ఫోన్‌లో పరామర్శించిన ఆయన.. పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు.**

**పోసాని కృష్ణమురళికి వైఎస్సార్‌సీపీ అండగా ఉంటుంది**

**మేం అందరం మీకు తోడుగా ఉంటాం**

**పార్టీ తరఫున న్యాయ సహాయం అందిస్తాం**

స్వర్ణసాగరం గుంటూరు

పోసాని కృష్ణమురళి అక్రమ అరెస్ట్‌ను వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఖండించారు. పోసాని భార్య కుసుమలతను ఫోన్‌లో పరామర్శించిన ఆయన.. పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. "ప్రజలు, దేవుడు అంతా చూస్తున్నారు. పోసాని కృష్ణమురళికి వైఎస్సార్‌సీపీ అండగా ఉంటుంది. మేం అందరం మీకు తోడుగా ఉంటాం. పార్టీ తరఫున న్యాయ సహాయం అందిస్తాం. సీనియర్ న్యాయవాదులకు ఆ బాధ్యతలు అప్పగించాం. పొన్నవోలు సహా అందరినీ రాజంపేటకు పంపించాం. నాయకులందరినీ కోర్టు వద్దకు పంపించాం. ఈ కష్టకాలంలో మీరు ధైర్యంగా ఉండండి. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ నిరంకుశ - మిగతా3లో

## ఏర్పాట్ల విషయంలో లోపాలుంటే క్షమించాలి

**ముగిసిన మహా కుంభమేళా, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ట్వీట్**

**పూజల్లో లోపం ఉంటే క్షమించాలని గంగామాతను ప్రార్థించిన మోదీ**

**భారతీయుల ఐక్యతకు కుంభమేళా నిదర్శనంగా నిలిచిందన్న ప్రధాని**

**యూపీ ప్రభుత్వం, ప్రజలు ఆధ్యాత్మిక వేడుకను విజయవంతం చేశారు**







# పోటెత్తిన టీచర్లు

- ఉత్తరాంధ్ర టీచర్ ఎమ్మెల్సీ స్థానంలో 92.4% ఓటింగ్
- కృష్ణా-గుంటూరు, ఉభయ గోదావరి పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాల్లో 69.57%, 69.50% పోలింగ్

# అక్రమ నిర్మాణాలకు మార్గదర్శకాలు విడుదల

- అక్రమ నిర్మాణాలు, బ్యాంకు రుణాలపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ
- ఇటీవల సుప్రీంకోర్టు జారీ చేసిన ఆదేశాలతో తాజా మార్గదర్శకాలు జారీ
- నివాసయోగ్య పత్రం చూశాకే బ్యాంకులు నిర్మాణాలపై రుణాలు ఇవ్వాలి
- అధికారులు ఎప్పటికప్పుడు బిల్డింగ్ ప్లాన్, నిర్మాణాన్ని తనిఖీ చేయాలని ఆదేశాలు





స్వర్ణసాగరం అమరావతి

అనధికార, అక్రమ నిర్మాణాలకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మార్గదర్శకాలను విడుదల చేసింది. ఈ మేరకు పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి సురేశ్ కుమార్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. అన్ని రాష్ట్రాలకు ఇటీవల సుప్రీంకోర్టు జారీ చేసిన ఆదేశాలతో తాజా మార్గదర్శకాలు జారీ అయ్యాయి. పురపాలక శాఖ జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం, ఆక్యుపేషన్ సర్టిఫికెట్‌పై భవన యజమానుల వద్ద అండర్ టేకింగ్ తీసుకోవాలి. ఆక్యుపేషన్ సర్టిఫికెట్ ఉంటేనే భవనాల్లోకి - మిగతా3లో

స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



# పిల్లులకీ బర్డ్ ఫ్లూ.. నెక్ట్స్ మనుషులకేనా?




**భోపాల్ :** ఇప్పటికే యావత్ భారతదేశాన్ని బర్డ్ ఫ్లూ మహమ్మారి భయపెడుతుండగా.. ఇప్పుడు మరో అప్‌డేట్ వచ్చింది. ఈ వైరస్ కేవలం కోళ్లలోనే కాదు.. పిల్లులకూ వ్యాప్తిస్తోందని వైద్యులు నిర్ధారించారు. తాజాగా పిల్లికి బర్డ్ ఫ్లూ సోకిన కేసు మధ్యప్రదేశ్‌లోని చింద్వారా జిల్లాలో వెలుగు చూసింది. పిల్లులలో ఏవియన్ ఇన్‌ఫ్లుఎంజా వైరస్ తొలి కేసు అని నిపుణులు చెబుతున్నారు. పిల్లులకు సోకిన ఈ వైరస్.. మనుషులకు కూడా సోకుతుందేమోనని ఆందోళనలు పెరుగుతున్నాయి.

'%ఎ5చీ%1 క్లాసికల్‌గా ఏవియన్ వైరస్. కానీ కొన్ని ఉత్పరివర్తనలు ఇతర జంతువులు, పక్షుల్లో వ్యాప్తిం చెందడానికి అవకాశాన్ని కల్పిస్తాయి. కోవిడ్–19 మాదిరిగానే.. ఇది కూడా తన ఆకృతి మార్చుకునే అవకాశం ఉన్నందున ఆందోళనలు రేకెత్తిస్తున్నాయి.' అని పలువురు నిపుణులు చెబుతున్నారు. అయితే, %ICAR-NIHSAD%, కేంద్ర ప్రభుత్వ పశుసంవర్ధక శాఖ శాస్త్రవేత్తలు.. ఈ జనవరిలో నాగ్‌పూర్ సరిహద్దులో ఉన్న చింద్వారాలో పిల్లులకు బర్డ్ ఫ్లూ సోకిన కేసులను గుర్తించారు. గత సంవత్సరం డిసెంబర్‌లో కూడా కొన్ని పిల్లులు బర్డ్ ఫ్లూ తో మరిణించినట్లు చెబుతున్నారు. శాస్త్రీయ బృందం ఈ వైరస్ 2.3.2.1%ఖు% వంశానికి చెందినదిగా గుర్తించింది. ఇది భారతదేశం అంతటా పౌల్ట్రీలో వ్యాప్తికి కారణమైన %ఎ5చీ%1 కి చెందినదని పేర్కొన్నారు. ఈ వైరస్ సోకిన పిల్లులన్నింటిలో అధిక జ్వరం, ఆకలి లేకపోవడం, నీరసం వంటి లక్షణాలు కనిపించాయని, నమూనా సేకరించిన ఒకటి నుండి మూడు రోజుల్లోపు అవి చనిపోతాయని నిపుణుల అధ్యయనంలో పేర్కొన్నారు. పిల్లులలో కనిపించే వైరస్‌లో 27 ఉత్పరివర్తనలు గుర్తించారు. మానవులతో సహా పెంపుడు జంతువులు, అడవి పక్షులు, క్షీరదాలపై నిఘా అవసరమని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఈ వైరస్ పక్షులతో పాటు.. జంతువుల్లోనూ విస్తరించడంతో జాగ్రత్త వహరించాల్సిన అవసరం ఉందన్నారు.

వైద్య నిపుణులు ఏమంటున్నారంటే..

'మానవులకు ఈ వైరస్ సోకడం చాలా అరుదు అయినప్పటికీ.. వైరస్ మనుషులకు, మనుషుకు మధ్య వ్యాప్తి చెందేందుకు అనువుగా ఉంటుందనే విషయాన్ని గుర్తించాలి. ప్రస్తుతానికి మనుషులకు ఈ వైరస్ వ్యాప్తి చెందనప్పటికీ.. వైరస్‌లో కొనసాగుతున్న మార్పుల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం కనిపిస్తోంది.' అని వైరాలజిస్ట్‌లు చెబుతున్నారు. H5N1 మనుషులకు కొత్త. దానిని ఎదుర్కొనే రోగనిరోధక శక్తి మనుషులకు లేదు. ప్రస్తుతం పక్షుల నుంచి పక్షులకు వ్యాప్తి చెందుతున్న ఈ వైరస్.. మనుషుల నుంచి మనుషులకు వ్యాప్తి చెందేలా పరిణామం చెందితే.. పరిస్థితి ఆందోళనకరంగా ఉంటుంది' అన్నారు.

# మైతీలు వెనక్కి తగ్గారా ?




**ఇంఫాల్ :** మైతీ వర్గానికి చెందిన అరంబై తెంగోల్ సభ్యులు.. మణిపూర్ రాష్ట్ర గవర్నర్ అజయ్ కుమార్ భల్లాకు.. ఇవాళ ఆయుధాలను సరెండర్ చేశారు. ఈనెల 25వ తేదీన గవర్నర్ భల్లాతో జరిగిన మీటింగ్ తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నారు. మణిపూర్‌లో కొన్నాళ్లుగా రెండు తెగల మధ్య ఘర్షణ చోటుచేసుకుంటున్న విషయం తెలిసిందే. హింసాత్మకంగా మారిన ఆ ఘర్షణల్లో వందల సంఖ్యల జనం మరణించారు. రాష్ట్రంలోని ఆరు జిల్లాల్లో 104 తుపాకులను, మందుగుండు సామాగ్రిని ప్రభుత్వానికి సరెండర్ చేసినట్లు తెలుస్తోంది. కంగ్‌పోక్పి, ఇంఫాల్ ఈస్ట్, బిష్ణుపూర్, తౌబాల్, ఇంఫాల్ వెస్ట్, కాక్‌చింగ్ జిల్లాల్లో ఆయుధాలను అప్పగించారు. ప్రభుత్వ దళాల నుంచి అక్రమంగా లూటీ చేసిన ఆయుధాలను వారం రోజుల్లోగా సరెండ్ చేయాలని ఫిబ్రవరి 20వ తేదీన రాష్ట్ర ప్రజల్ని గవర్నర్ కోరారు. ఈ నేపథ్యంలో అరంబై తెంగోల్ గ్రూపు సభ్యులు ఇవాళ ఆయుధాలను అప్పగించారు. ఆయుధాలను సరెండర్ చేసిన వారిపై ఎటువంటి చర్యలు తీసుకోబోమని ప్రభుత్వం తెలిపింది. తమ షరతులకు అంగీకరిస్తే ఆయుధాలు సరెండర్ చేస్తామని మైతీ గ్రూపు పేర్కొన్నది. ఆ సంస్థ పీఆర్వో రాబిన్ మాన్‌గంగ్ కవైరక్‌పార్.. గ్రూపు తరపున గవర్నర్‌ను కలిశారు. ఆయుధాల అప్పగింతకు గడవు వెల్లడించలేదు.

గవర్నర్ భల్లాకు అరంబై తెంగోల్ ఓ మెమోరండంను సమర్పించింది. మెజారిటీ మైతీ వర్గానికి ఎస్టీ స్టాటస్ ఇవ్వాలని ఆ లేఖలో డిమాండ్ చేశారు. మైతీ తెగలకు ఎస్టీ హెూదా ఇవ్వాలన్న ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ.. 2023 మే నెలలో మణిపూర్‌లో భారీ ప్రదర్శన జరిగింది. ఆ తర్వాత ఆ రాష్ట్రంలో ఊచకోత ప్రారంభమైంది. కుక్కీ గిరిజనుల్ని నిర్దాక్షిణ్యంగా చంపినట్లు అరంబై తెంగోల్‌పై ఆరోపణలు వచ్చాయి. మణిపూర్‌లో హింస చోటుచేసుకున్న సమయంలో.. అరాచక శక్తులు .. పోలీసు స్టేషన్లు, ఔట్ పోస్టుల వద్ద ఉన్న ఆయుధాలను స్వాధీనం చేసుకున్నాయి. లూటీ అయిన ఆరు వేల ఆయుధాల్లో ఇప్పటి వరకు 2500 ఆయుధాలు మాత్రమే సరెండర్ చేశారు. రెండు వర్గాల హింసలో 260 మంది ప్రాణాలు కోల్పోయారు. సుమారు 60 వేల మంది నిరాశ్రయులయ్యారు. మైతీలు హిందూ కులస్థులు. వాళ్లు ఎక్కువ శాతం ఇంఫాల్ లోయ ప్రాంతాల్లో నివసిస్తుంటారు. కుక్కీల్లో ఎక్కువ శాతం క్రైస్తవులు ఉన్నారు. వాళ్లు కొండల్లో జీవిస్తుంటారు. అయితే రెండు వర్గాల ప్రజల మధ్య ఇప్పుడు బలోపేతమైన బఫర్ జోన్లను ఏర్పాటు చేశారు

# ఏర్పాట్ల విషయంలో లోపాలుంటే క్షమించాలి



**న్యూఢిల్లీ:** మహా కుంభమేళా సందర్భంగా పూజల్లో ఏదైనా లోపం ఉంటే గంగా, యమునా, సరస్వతి మాతలు క్షమించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రార్థించారు. అలాగే, ఏర్పాట్ల విషయంలో లోపాలున్నా, భక్తులెవరైనా అసౌకర్యానికి గురైనా మన్నించాలని కోరారు. మహా శివరాత్రి పండుగ రోజున కుంభమేళా ముగిసింది. 45 రోజుల పాటు జరిగిన ఈ ప్రపంచ అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుకలో 66 కోట్ల మంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. కుంభమేళా ముగిసిన నేపథ్యంలో నరేంద్ర మోదీ 'ఎక్స్' వేదికగా స్పందించారు. భారతీయుల ఐక్యతకు ఈ కుంభమేళా నిదర్శనంగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు. దేశంలోని వివిధ ప్రాంతాలతో పాటు విదేశాల నుండి కూడా భక్తులు తరలి వచ్చి పుణ్యస్నానాలు ఆచరించారని తెలిపారు. ఇంతటి పెద్ద కార్యక్రమాన్ని ఎలాంటి ఆటంకాలు లేకుండా విజయవంతంగా ముగించడం సులువైన విషయం కాదని ఆయన అన్నారు. అన్ని సవాళ్లను అధిగమించి ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిందని ప్రశంసించారు. ఈ ప్రపంచ అతిపెద్ద ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఉత్తరప్రదేశ్ ప్రభుత్వానికి, ప్రజలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ధన్యవాదాలు తెలిపారు. 'మహా కుంభమేళా పరిపూర్ణమయ్యింది. ఏకత్వాన్ని చాటే ఈ మహాయజ్ఞం సుసంపన్నమయ్యింది. 45 రోజుల పాటు సాగిన ఈ కుంభమేళా 140 కోట్ల దేశ ప్రజల ఆధ్యాత్మిక చింతనకు ఆలంబనగా నిలిచింది. ఇంతటి భారీ కార్యక్రమంలో తాము భక్తులకు సేవలు అందించడంలో విఫలమైతే క్షమాపణలు' అని ప్రధాని మోదీ మహాకుంభ్ ముగిసిన సందర్భంగా తన బ్లాగ్‌లో రాశారు.

**ఐక్యతకు ప్రతీక**

మహాకుంభ్‌కు సంబంధించి మోదీ ఈ బ్లాగ్‌లో పలు విషయాలు ప్రస్తావించారు. 2024, జనవరి 22న తాను అయోధ్యలోని రామాలయం ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమంలో దేవుని భక్తితో కూడిన దేశభక్తి గురించి మాట్లాడానని బ్లాగ్ మొదట్లో ప్రధాని మోదీ పేర్కొన్నారు. ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన మహా కుంభమేళాకు దేవుళ్లు, దేవతలు తరలివచ్చారు. సాధువులు, మహాత్ములు, పిల్లలు, వృద్ధులు, మహిళలు, పురుషులా ఇలా అందరూ కలసివచ్చారు. కుంభమేళా నేపథ్యంలో దేశంలోని చైతన్యశక్తిని మనమంతా చూశాం. ఈ మహా కుంభమేళా ఐక్యతకు ప్రతీక. ఈ పండుగ 140 కోట్ల దేశవాసుల నమ్మకానికి ఆలంబనగా నిలిచిందని ప్రధాని పేర్కొన్నారు.

**ఆశ్చర్యపోయిన ప్రపంచం**

గత 45 రోజులుగా ప్రతిరోజూ, దేశంలోని ప్రతి మూల నుండి లక్షలాది మంది సంగమతీరం వైపు ఎలా కదులుతున్నారో చూశాను. గంగా, యమున, సరస్వతి నదుల సంగమంలో స్నానం చేస్తున్నప్పుడు ప్రతి భక్తునిలోనూ ఉత్సాహం శక్తి, విశ్వాసం తొణికిసలాడింది. ప్రయాగ్‌రాజ్ లో జరిగిన ఈ మహా కుంభమేళా ఆధునిక యుగంలోని విధాన నిపుణులకు ఒక కొత్త అధ్యయన అంశంగా మారింది. యావత్ ప్రపంచంలో ఇంత పెద్ద ఉత్సవం ఎక్కడా జరగనే లేదు. దీనికి సమానమైన ఉదాహరణ మరొకటి లేదు. ఒకే నది ఒడ్డున, త్రివేణి సంగమం తీరంలో కోట్లాది మంది స్నానం చేయడాన్ని చూసి ప్రపంచం ఆశ్చర్యపోయింది. ఈ కోట్లాది మందికి అధికారిక ఆహ్వానం లేదు.. ముందస్తు సమాచారం కూడా లేదు. అయినా మహా కుంభమేళాకు తరలివచ్చారు. పవిత్ర సంగమంలో స్నానం చేసి గంగామాత ఆశీర్వాదాలు అందుకున్నారు. వీటికి సంబంధించిన దృశ్యాలను ఎప్పటికీ మరిచిపోలేను. సంతృప్తితో నిండిన ఆ భక్తుల ముఖాలే నిత్యం కనిపిస్తున్నాయని ప్రధాని పేర్కొన్నారు.

**కొత్త రికార్డులు**

మహా కుంభమేళాలో స్నానం చేసేందుకు ప్రయాగ్‌రాజ్‌కు తరలివస్తున్నవారి సంఖ్య కొత్త రికార్డులను సృష్టించింది. కుంభమేళా నుండి తిరిగి వెళ్లినవారు వారితో పాటు ఈ పుణ్య జలాలను తమ ప్రాంతాలకు తీసుకువెళ్లి, లక్షలాది మంది చేత కుంభస్నానం చేయించారు. ఇది గత కొన్ని దశాబ్దాలలో ఇంతకు ముందెన్నడూ జరగని ఉదంతం. ప్రయాగ్‌రాజ్‌కు ఊహించిన దానికంటే ఎక్కువ సంఖ్యలో భక్తులు చేరుకున్నారు. అధికారులు మునుపటి కుంభమేళా అనుభవాల ఆధారంగా నూతన ప్రణాళికను రూపొందించారు. అమెరికా జనాభాకు దాదాపు రెట్టింపు జనాభా ఈ ఐక్యతా కుంభమేళాలో పాల్గొని స్నానాలు చేశారు.

**దేశంలోని ప్రతీ భక్తుడూ భాగస్వామి**

ఈ మహా కుంభమేళా భారతదేశ జాతీయ చైతన్యాన్ని బలోపేతం చేసింది. 144 ఏళ్ల తర్వాత జరిగిన ఈ మహా కుంభమేళా భారతదేశ అభివృద్ధి ప్రయాణంలో ఒక కొత్త అధ్యాయానికి నాంది పలికింది. ఇది అభివృద్ధి చెందిన భారతదేశం అందించిన సందేశంగా నిలిచింది. దేశంలోని ప్రతి భక్తుడు ఈ మహా యాగంలో భాగస్వామి అయ్యాడు. భారతదేశం అందించిన ఈ మరపురాని దృశ్యం కోట్లాది మందిలో ఆధ్యాత్మికతను పెంపొందించింది. నాడు బాలుడి రూపంలో శ్రీకృష్ణుడు తన తల్లి యశోదకు తన నోటిలో విశ్వాన్ని చూపించాడు. అదేవిధంగా ఈ మహా కుంభ్ ప్రపంచానికి భారతీయులు అపార శక్తి రూపాన్ని చూపింది.

## ఎడతెగని హిమపాతం.. స్కూళ్లు, కాలేజీలు మూసివేత




**సిమ్లా:** హిమాచల్ ప్రదేశ్‌ను హిమపాతం ఇంకా వీడటం లేదు. లాహౌల్ స్పితి జిల్లాలో ఎడతెగని రీతిలో భారీగా మంచు కురుస్తోంది. మిగిలిన ప్రాంతాల్లో గత రెండు రోజుల నుంచి అడపాదడపా ఇదే పరిస్థితి ఏర్పడుతోంది. భారీగా మంచు పడుతున్న నేపథ్యంలో లాహౌల్ స్పితి జిల్లాలోని పాఠశాలలు, విద్యాసంస్థలను మూసివేయాలని రాష్ట్ర విద్యాశాఖ అదేశాలు జారీ చేసింది. గడచిన మూడు రోజులుగా లాహౌల్ స్పితిలో హిమపాతం కురుస్తోంది. నేడు (గురువారం) సిమ్లాలో తేలికపాటి వర్షం కుర్తుస్తోంది. మీడియాకు అందిన సమాచారం ప్రకారం మనాలి సమీపంలోని ధుండిలో కొండచరియలు విరిగిపడిన కారణంగా, లేహ్ మనాలి హైవేను మూసివేశారు. దీంతో మనాలిలోని సోలాంగ్ వ్యాలీని దాటి ముందుకు వెళ్లేందుకు వీలు లేకుండా పోయింది. అటల్ టన్నెల్ దక్షిణ, ఉత్తర పోర్టల్‌లలో రెండు అడుగుల ఎత్తున మంచు పేరుకుపోయింది. ఇటువంటి పరిస్థితిలో స్థానికులు తమ ఇళ్లలోనే ఉండాలని, బయటకు రావద్దని అధికారులు సూచించారు. ధర్మశాలలో భారీ వర్షం కారణంగా పోలీసు నియామక ప్రక్రియను మార్చి 9కి వాయిదా వేశారు. వాతావరణ శాఖ(%వీవ్వశీతీశ్రీశీస్త్రఱఙ్మీ ఱవజ్ఞుతీఎవత్%) తెలిపిన వివరాల ప్రకారం బుధవారం రోహ్తాంగ్ పాస్ వద్ద దాదాపు రెండున్నర అడుగుల మేరకు మంచు కురిసింది. ఈ కారణంగా ఫిబ్రవరి 19 నుండి లాహౌల్ స్పితికి హెచ్ఆర్‌టీసీ బస్సు సర్వీసులను నిరవధికంగా నిలిపివేశారు. ఫిబ్రవరి 26– 28 మధ్య భారీ వర్షాలు/హిమపాతం సంభవించే అవకాశం ఉన్నందున హిమాచల్ ప్రదేశ్‌లో ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు.

## పాకిస్థాన్‌కు అంత సీన్ లేదు



జమ్మూకశ్మీర్ లో ప్రజాస్వామ్యం అణచివేతకు గురవుతోందంటూ పాకిస్థాన్ మరోసారి వివాదాస్పద వ్యాఖ్యలు చేసింది. ఈ మేరకు జెనీవాలో జరిగిన ఐక్యరాజ్యసమితి (ఐరాస) మానవ హక్కుల మండలి సమావేశంలో పాక్ ప్రతినిధి, ఆ దేశ మంత్రి అజం నజీర్ ఈ వ్యాఖ్యలు చేశారు. కశ్మీర్ లో మానవ హక్కుల ఉల్లంఘన జరుగుతోందని ఆయన ఆరోపించారు. దీనిని తీవ్రంగా ఖండించిన భారత రాయబారి క్షితిజ్ త్యాగి.. ప్రజాస్వామ్యం విషయంలో భారత్ కు చెప్పేంత సీన్ పాక్ కు లేదని కొట్టిపారేశారు. అంతర్జాతీయ ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పిస్తూ నీతి వాక్యాలు వల్లించడం మానుకోవాలని హితవు పలికారు. పాక్ ప్రేరేపిత ఉగ్రవాద కార్యకలాపాల వల్ల దశాబ్దాలుగా దెబ్బతిన్న జమ్మూకశ్మీర్, లద్దాఖ్ లలో సాధారణ పరిస్థితులు తీసుకొచ్చేందుకు భారత ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని క్షితిజ్ త్యాగి చెప్పారు. ఆ రెండు కేంద్రపాలిత ప్రాంతాలు ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగమేనని తేల్చిచెప్పారు. మానవ హక్కుల ఉల్లంఘనకు, మైనారిటీలపై వేధింపులకు పేరొందిన పాకిస్థాన్ ఈ విషయంలో ఉపన్యాసాలు ఇవ్వడం హాస్యాస్పదమని అన్నారు. భారత్ కే కాదు మరే దేశానికీ సలహాలు ఇచ్చే స్థాయి పాకిస్థాన్ కు లేదన్నారు. భారత్ పై అర్థంపర్థంలేని ఆరోపణలు చేయడం మానేసి తమ దేశంలో పరిస్థితిని చక్కదిద్దడంపై, ప్రజలకు సుపరిపాలన అందించడంపై దృష్టిపెట్టాలని త్యాగి హితవు పలికారు.

## అలాంటి వారిని ఉరితీయాలి.. పూణే దారుణంపై డిప్యూటీ సీఎంలు ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్

**ముంబై:** మహారాష్ట్ర పూణేలోని ఓ పోలీస్ స్టేషన్‌కు కూత వేటు దూరంలో దారుణం జరిగింది. నిలిపి ఉన్న బస్సులో నిందితుడు.. యువతిపై దారుణానికి ఒడిగట్టాడు . ఈ దుర్ఘటనపై మహారాష్ట్ర అధికార శివసేన అధ్యక్షుడు, డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ షిండే, ఎన్సీపీ అధినేత డిప్యూటీ సీఎం అజిత్ పవార్‌లు ఈ తరహా దారుణాలకు పాల్పడే నిందితుల్ని ఉరితీయాలనే అభిప్రాయం వ్యక్తం చేశారు. బస్సులో జరిగిన దుర్ఘటనపై మహారాష్ట్ర బీజేపీ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు విమర్శలు గుప్పిస్తున్నాయి. ఈ తరుణంలో శరద్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ వర్గానికి చెందిన పార్టీ నేతలు గురువారం స్వర్‌గేట్ పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళన బాట పట్టారు. మహా ప్రభుత్వం మహిళల భద్రత కంటే ఉచితాలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తోందని కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారు. ఈ తరుణంలో బస్సు దుర్ఘటనపై ఏక్‌నాథ్ షిండే స్పందించారు. పుణే ఘటన చాలా దురదృష్టకరం. నిందితులు ఎవరైనా ఉపేక్షించబోం. అలాంటి వారిని ఉరితీయాలి'అని ఆగ్రహం వ్యక్తం చేశారు. అటు అజిత్ పవార్ సైతం దారుణంపై మీడియాతో మాట్లాడారు. స్వర్గేట్ బస్ స్టేషన్‌లో జరిగిన అత్యాచార ఘటన అత్యంత దురదృష్టకరం, బాధాకరం, అవమానకరమైనది. నిందితుడు చేసిన నేరం క్షమించరానిది. ఇలాంటి నేరస్తులకు మరణశిక్ష తప్ప మరొకటి ఉండదు. దారుణంపై సమాచారం అందుకున్న వెంటనే నిందితుల్ని అరెస్ట్ చేయాలని పూణే పోలీసు కమిషనర్‌ను ఆదేశించినట్లు చెప్పారు.

**ఇంటికి వెళ్లేందుకు.. బస్సు కోసం ఎదురు చూస్తూ**

పూణేలోని నిత్యం రద్దీగా ఉండే స్వర్గేట్ బస్టాండ్‌లో యువతిపై నిందితుడు అఘాయిత్యానికి పాల్పడ్డాడు. సతారా జిల్లాలోని ఫల్తానా ప్రాంతానికి చెందిన యువతి మంగళవారం తెల్లవారుజామున పోలీస్ స్టేషన్‌కు 100 మీటర్ల దూరంలో ఉన్న స్వర్గేట్ బస్టాండ్‌లో బస్సు కోసం వేచిచూస్తోంది. అసలే ఆలస్యం అవుతుంది. బస్సులు కనిపించడం లేదని యువతి ఆందోళనకు గురైంది. ఆ సమయంలో బాధితురాలికి సమీపంలో దత్తాత్రేయ రాందాస్ గాడే (36) కనిపించాడు. బస్సులు రాకపోకల గురించి ఆరా తీసింది. సమీపంలో ఓ ఉన్న బస్సును చూపిస్తూ.. ఆ బస్సు మీ ఊరు వెళుతుందని నమ్మించే ప్రయత్నించాడు. ప్లాట్‌ఫారమ్ మీదకు రావాల్సిన బస్సు ఆక్కడ ఎందుకు ఆగి ఉంది? ఆగి ఉంటే లైట్లు ఎందుకు ఆర్పేశారు? అని ఇలా ప్రశ్నించింది. దీంతో గాడే.. బస్సులో ప్రయాణికులు ఉన్నారని, అందరూ నిద్రలో ఉండడం వల్ల లైట్లు ఆర్పేశారు. కావాలంటే మీరే చూడండి అంటూ యువతిని నమ్మించాడు. గాడే మాటల్ని నమ్మిన యువతి బస్సు దగ్గరికి వెళ్లింది. ప్రయాణికులు ఉన్నారా? లేరా? అని చూసేందుకు బస్సు డోర్ ఓపెన్ చేసింది.

మా కలం - సామాన్యుడి బలం RNI No : APTEL/2020/1906
స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



# ఉగాదికి పీ4 విధానం

-మొదటిపేజీ తరువాయి

పైలెట్ ప్రాజెక్టు గా అధికారులు రూపొందించారు. ఈ పైలెట్ ప్రాజెక్టుతో 5,869 కుటుంబాలకు లబ్ది పొందుతాయి. ఈ విధానం ద్వారా లబ్ది పొందేందుకు అర్హత ఉన్న కుటుంబాలను జీఎస్‌డబ్ల్యుఎస్ డేటాబేస్, హౌస్‌హోల్డ్ సర్వే, గ్రామసభ ధృవీకరణ ద్వారా గుర్తించడం జరుగుతోంది. 2 ఎకరాల మాగాణి లేదా 5 ఎకరాలు మెట్ట భూమి ఉన్న భూయజమానులను, ప్రభుత్వ ఉద్యోగులను, ఆదాయపు పన్ను చెల్లిస్తున్నవారిని, ఫోర్ వీలర్ వెహికల్ ఉన్నవారిని, 200 యూనిట్లు కన్నా ఎక్కువ విద్యుత్ వినియోగిస్తున్న వారిని, మున్సిపల్ ఏరియాలో సొంత ఆస్తి ఉన్నవారిని, ఆర్థికంగా ఉన్నతంగా ఉన్న కుటుంబాల వారిని ఈ కార్యక్రమం నుంచి మినహాయించారు. తద్వారా నిజంగా పేదరికంలో ఉన్నవారికి సాయం అందచేయవచ్చని ప్రభుత్వం భావిస్తోంది. దీంతో రాష్ట్రంలోని 40 లక్షల కుటుంబాలు పీ4కు అర్హులుగా ప్రాథమికంగా నిర్ధారించారు.
హౌస్ హోల్డ్ సర్వే మొదటి దశ కింద రాష్ట్రంలో 10 జిల్లాల్లో ఫిబ్రవరి 20 నుంచి సర్వే జరుగుతోంది. ఇది మార్చి 2కి పూర్తవుతుంది. ఈ పది జిల్లాల్లో 52 లక్షల కుటుంబాలు ఉంటే 27 లక్షల కుటుంబాల సర్వే పూర్తయ్యింది. రెండో దశ కింద రాష్ట్రంలో మిగిలిన 16 జిల్లాల్లో హౌస్ హోల్డ్ సర్వే మార్చి 8 నుంచి మొదలుపెట్టి మార్చి 18 నాటికి పూర్తి చేస్తారు. ఈ 16 జిల్లాల్లో 76 లక్షల కుటుంబాలను సర్వే చేయాల్సి ఉంది. పేద కుటుంబాలకు ఇప్పటికే అందుతున్న వివిధ ప్రభుత్వ పథకాలకు అదనంగా వారి సాధికారత కోసం పి4 విధానం ద్వారా సాయం చేయనున్నారు. ఈ సర్వేలు



అట్టడుగున ఉన్న వారిని గుర్తించడానికే తప్ప...వీటి ఆధారంగా ఇప్పటికే ప్రభుత్వ పథకాలు పొందుతున్న లబ్ది దారుల్లో ఎటువంటి మార్పులు చేయరు. ఈ ఉగాదికి ముఖ్యమంత్రి చేతుల మీదుగా అమల్లోకి రానున్న ఈ కార్యక్రమంలో ఈ ఏడాది ఆగస్టు నాటికి 5 లక్షల అభిలాషి కుటుంబాలను 'సమృద్ధి బంధనమ్' కింద తీసుకువచ్చేలా ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఉండవల్లి నివాసంలో ముఖ్యమంత్రి నిర్వహించిన సమీక్షా కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ సహా సీనియర్ అధికారులు పీయూష్ కుమార్, కాటంనేని భాస్కర్, ప్లానింగ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# పోటెత్తిన టీచర్లు



-మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలోని మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో గురువారం పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. కృష్ణా-గుంటూరు, ఉభయ గోదావరి జిల్లా పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలతోపాటు ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి ఓటేసేందుకు ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు క్యూ కట్టారు. రాత్రి కడపటి వార్తలు అందే సమయానికి కృష్ణా-గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి 69.57 శాతం, ఉభయగోదావరి పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి 69.50 శాతం, శ్రీకాకుళం-విజయనగరం-విశాఖపట్నం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి 92.4 శాతం పోలింగ్ నమోదైనట్లు ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు వెల్లడించారు. తుది వివరాలు వస్తే పోలింగ్ శాతం ఒకింత పెరిగే అవకాశం ఉందని సమాచారం. సీఎం చంద్రబాబు, లోకేశ్, ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు, ఆయా నియోజకవర్గాల్లోని ప్రజాప్రతినిధులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానంలో పోలింగ్ మొదటి నుంచీ రికార్డు స్థాయిలోనే జరిగింది. రెండు పట్టభద్రుల నియోజకవర్గాల్లో మధ్యాహ్నం వరకూ పోలింగ్ మందకొడిగా సాగినా... తరువాత పుంజుకుంది.

**స్వల్ప ఘటనలు...** బాపట్ల మున్సిపల్ హైస్కూల్ ప్రాంగణంలో టీడీపీ, పీడీఎఫ్ శ్రేణులు ఘర్షణకు దిగాయి. పోలింగ్ సమయం ముగిశాక ఏజెంట్లు లోనికి వెళ్లడంపై ఇరువర్గాలు వాదులాటకు దిగాయి. ఇదే సమయంలో టీడీపీ పట్టణ పార్టీ అధ్యక్షుడు, పీడీఎఫ్ మద్దతు దారుడిపై దాడికి దిగడంతో కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పోలీసులు రంగ ప్రవేశం చేయడంతో ఇరువర్గాలు శాంతించాయి. ఏ కొండూరులోని ఎంపీపీ స్కూల్ పోలింగ్ కేంద్రం దగ్గర ఉపాధ్యాయులు, టీడీపీ నాయకుల మధ్య స్వల్ప వాగ్వాదం జరిగింది. పోలీసులు సమూహాన్ని చెల్లాచెదురు చేశారు. ఇబ్రహీంపట్నంలో పాటిబండ్ల జ్ఞాన దీప్తి అనే మహిళ తన ఓటును మరొకరు వేశారంటూ ఫిర్యాదు చేశారు. టెండర్ ఓటు అడిగారు. ఎన్నికల అధికారి టెండర్ ఓటుకు అనుమతించారు.

**ఓటర్లకు డబ్బులు పంపిణీ...కలకలం రేపిన వీడియో**

పోలింగ్ కేంద్రానికి సమీపంలో ఎమ్మెల్సీ ఓటర్లకు డబ్బులు పంచుతున్న వీడియో బయటకు రావడంతో కలకలం చెలరేగింది. కాకినాడ జిల్లా పిఠాపురంలోని ఆర్‌ఆర్‌బీహెచ్‌ఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో మూడు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఇక్కడకు సమీపంలోని మునిసిపల్ కల్యాణ మండపం సమీపంలో టీడీపీ నేత ఒకరు ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి తరఫున ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన ఓటర్లకు డబ్బులు పంచారన్న ఆరోపణలు వచ్చాయి. ప్రయాణం ఖర్చుల పేరుతో డబ్బులు పంచుతున్న వీడియోలను పీడీఎఫ్ అభ్యర్థి మద్దతుదారులు సోషల్ మీడియాలో ప్రచారం చేశారు. అధికారులకూ ఫిర్యాదు చేశారు. తహశీల్దారు గోపాలకృష్ణ, పిఠాపురం సీఐ శ్రీనివాస్ ఘటనా స్థలానికి వెళ్లగా... అక్కడ ఎవరూ లేకపోవడంతో వెనుతిరిగారు. టీడీపీ నేతలు ఈ ఆరోపణలను తీవ్రంగా ఖండించారు.

**ప్రజాస్వామ్యంలో ఓటే కీలకం: సీఎం**

ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత కీలకమని, అర్హులందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని సీఎం చంద్రబాబు అన్నారు. గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం ఉండవల్లిలోని మండల పరిషత్ పాఠశాలలో ఎమ్మెల్సీ ఎన్నిక ఓటు హక్కును తనయుడు లోకేశ్‌తో కలిసి చంద్రబాబు వినియోగించుకున్నారు. తొలుత ఉండవల్లి నివాసం నుంచి కాన్వాయ్‌లో వచ్చిన ఆయన నిబంధనల ప్రకారం 200 మీటర్ల దూరంలో కారు దిగి మంత్రి లోకేశ్‌తో కలిసి నడుచుకుంటూ పోలింగ్ కేంద్రానికి వెళ్లారు. రోడ్డు వెంట ఉన్న ఇళ్లలోని వారిని ఆప్యాయంగా పలకరించుకుంటూ అడిగిన వారితో ఫొటోలు దిగుతూ ఓటు వేసి వచ్చారు. అనంతరం చంద్రబాబు విలేకరులతో మాట్లాడుతూ ప్రజలు తమ అభిప్రాయాలను తెలపడానికి, ప్రజాస్వామ్యాన్ని చైతన్య పరచడానికి ఓటు ద్వారా అవకాశం కలుగుతుందన్నారు. అభివృద్ధి, సంక్షేమం, దేశ ప్రతిష్ఠకు ఓటు బలంగా పని చేస్తుందని చంద్రబాబు అన్నారు

**తెనాలిలో ఓటేసిన పెమ్మసాని**

కృష్ణా గుంటూరు ఎమ్మెల్సీ పట్టభద్రుల స్థానానికి జరిగిన పోలింగ్ సందర్భంగా కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ గుంటూరు జిల్లా తెనాలిలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఢిల్లీలో కేంద్ర మంత్రులంతా బిజీ షెడ్యూల్‌లో ఉన్నా, ఓటు ప్రాధాన్యం, అభివృద్ధికి బాటలు వేయాలనే ఆలోచనతోనే ఓటు వేసేందుకు వచ్చానని చంద్రశేఖర్ పేర్కొన్నారు. రానున్న ఆరేళ్లలో ఈ ప్రాంత అభివృద్ధికి ఊతమిస్తుందన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

**ప్రత్యర్థులు ఎవరైనా పట్టభద్రుల ఓటు ప్రగతికే: ఆలపాటి**

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రత్యర్థులెవరనేది ఓటర్లు పట్టించుకోలేదని, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రగతికే ఓటేశారని టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపుపై ధీమా వ్యక్తం చేశారు. 68 శాతం ఓటింగ్ జరగడంపై హర్షం వెలిబుచ్చారు. చంద్రబాబుది ప్రజాపాలన కాబట్టే పట్టభద్రులు తమకు గెలుపునందించబోతున్నారన్నారు. ఎన్నికల్లో సహకరించిన కూటమి నేతలకు ధన్యవాదాలు తెలిపారు

# నన్ను అరెస్టు చేశారు రాజా...!

**స్టేషన్ ముందు జనాన్ని ఉద్దేశించి పోసాని**
**అన్నమయ్య ఎస్పీ పర్యవేక్షణలో ఏడు గంటలపాటు విచారణ**
**రైల్వేకోడూరు కోర్టులో హాజరు..**
**పోసాని తరఫున పొన్నవోలు వాదనలు**

**రాయచోటి/రైల్వేకోడూరు/ఓబులవారిపల్లె**

'నన్ను అరెస్టు చేశారు.. రాజా..!' సినీనటుడు పోసాని కృష్ణ మురళి గురువారం ఉదయం అన్నమయ్య జిల్లా ఓబుల వారిపల్లె పోలీసుస్టేషన్‌లోకి వెళుతూ బయట ఉన్న జనంతో అన్న మాటలివీ! వైసీపీ హయాంలో అప్పటి ప్రతిపక్ష నాయకులు చంద్రబాబు, లోకేశ్, పవన్ కల్యాణ్ సహా అనేకమందిని అసభ్య పదజాలంతో దూషించిన వ్యవహారంలో పోసానిని బు?ధవారం రాత్రి హైదరాబాద్‌లో పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. తన వ్యాఖ్యల ద్వారా చిత్రపరిశ్రమలో విభేదాలు సృష్టించారంటూ ఆయనపై ఓబులవారిపల్లె పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ కేసులో విచారణ కోసం ఆయనను హైదరాబాద్ నుంచి ఇక్కడకు తీసుకొస్తున్నారన్న సమాచారంతో, వైసీపీ నాయకులు, కార్యకర్తలే కాకుండా జనం కూడా పెద్ద ఎత్తున పోలీసుస్టేషన్ వద్ద గుమికూడారు. వారిని ఉద్దేశించి పోసాని పై వ్యాఖ్యలు చేశారు. డాక్టర్ గురుమహేశ్ పోసానికి వైద్య పరీక్షలు నిర్వహించి, ఎటువంటి ఆరోగ్య సమస్యలు లేవని నిర్ధారించారు. భుజం నొప్పి, గుండె సంబంధిత సమస్యల కారణంగా మందులు తీసుకుంటున్నట్లు గుర్తించారు. కాగా, పోసానిని బుధవారం అర్ధరాత్రికి కర్నూలు లోని బెటాలియన్‌కు తరలించారు.



**'నేను చేసింది తప్పే'**

ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు పర్యవేక్షణలో పోసానిని ఏడు గంటలపాటు విచారించారు. ఎస్పీ నిర్దేశంలో ఇద్దరు సీఐలు ప్రశ్నలవర్షం కురిపించారు. చంద్రబాబు, పవన్‌కల్యాణ్, లోకేశ్‌లను ఎందుకు అసభ్యకరంగా తిట్టారు? ఎవరు చెబితే తిట్టారు? ఎవరైనా ముందుగా స్క్రిప్ట్ రాసి ఇచ్చారా? ఇలా తిట్టడం వెనుక.. ఇంకా ఎవరి హస్తం ఉంది.? వంటి అనేక ప్రశ్నలు పోసానిని అడిగినట్లు సమాచారం. ఇందుకు ఆయన స్పందిస్తూ... 'నన్ను ఎవరూ ప్రేరేపించలేదు. ఎవరూ నాకు చెప్పలేదు. నేనే స్వయంగా మాట్లాడాను. అలా మాట్లాడటం తప్పే' అని పోసాని అన్నట్టు తెలిసింది. ఎస్పీ 17 ప్రశ్నలు వేయగా, ఎక్కువగా నాకు తెలియదు.. గుర్తు లేదని తెలిపినట్టు సమాచారం. ఈ సమయంలో అప్పటి వీడియోలు చూపించగా, 'లవ్ యూ రాజా' అంటూ పొంతనలేని వ్యాఖ్య లు చేసినట్టు తెలిసింది. విచారణ అనంతరం రాత్రి తొమ్మిది గంటల సమయంలో పోసానిని రైల్వేకోడూరు కోర్టులో హాజరుపరచారు. పోసాని తరఫున న్యాయవాది పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వాదనలు వినిపించారు. కాగా, ప్రజలు, జనసేన కార్యకర్తల మనోభావాలు దెబ్బతినే విధంగా నోటికొచ్చినట్లు పోసాని మాట్లాడ డం వల్లే ఆయనపై కేసు పెట్టినట్లు ఫిర్యాదుదారు చెన్నరాజుపోడు మాజీ సర్పంచ్ మణి తెలిపారు. టీడీపీ, జనసేన నాయకుల తల్లి, భార్య, బిడ్డల గురించీ ఇష్టమొచ్చినట్లు అసభ్యంగా మాట్లాడారని అన్నారు.

## ఏపీలో అతిపెద్ద కెరీర్ ఫెయిర్

-మొదటిపేజీ తరువాయి

నేషనల్ లీడ్ ఉదయ్ శంకర్, ఏపీ లీడ్ ప్రవీణ్ కుమార్, సునీల్ తదితరులు పాల్గొన్నారు. ఏపీలో నిరుద్యోగులకు మంత్రి నారా లోకేశ్ గుడ్‌న్యూస్ చెప్పారు. విశాఖలోని గీతం వర్సిటీ వేదికగా నిర్వహించే అతిపెద్ద కెరీర్ ఫెయిర్ లో భాగస్వాములు కావాలని కోరారు. 49 అగ్రశ్రేణి ఐటీ, ఐటీ ఆధారిత కంపెనీల్లో 10,000ం ఉద్యోగావకాశాలను కల్పించడమే లక్ష్యంగా ఈ కెరీర్ ఫెయిర్ నిర్వహిస్తున్నట్లు 'ఎక్స్'లో పేర్కొన్నారు. దీనికి సంబంధించిన పోస్టర్‌ను ఆయన గురువారం సాయంత్రం విడుదల చేశారు.

**జాబ్ మార్కెట్ ట్రెండ్స్:**

**2030 నాటికి ఏ ఉద్యోగాలు పెరుగుతాయ్? ఏవి తగ్గుతాయ్?**

ఏపీ ఉన్నత విద్యామండలి, ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థతో కలిసి నేషనల్ అసోసియేషన్ ఆఫ్ సాఫ్ట్‌వేర్ అండ్ సర్వీస్ కంపెనీస్ ఈ మేళా నిర్వహిస్తోంది. మార్చి 5, 6 తేదీల్లో విశాఖలోని గీతం విశ్వవిద్యాలయం వేదికగా కెరీర్ ఫెయిర్ ఉంటుందని లోకేశ్ తెలిపారు. 2004, 2025 పాస్‌అవుట్ (టెక్, ఆర్ట్స్, సైన్స్, ఐటీఐ, పాలిటెక్నిక్ అండ్ డిప్లమా) విద్యార్థులు దీనికి అర్హులు. తొలుత వచ్చిన వారికి తొలి ప్రాధాన్యం ప్రాతిపదికగా ఈ కెరీర్ ఫెయిర్ సాగుతుంది. అభ్యర్థులు మార్చి 3లోగా ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్లు చేసుకోవాలి. భవిష్యత్తును తీర్చిదిద్దే ఈ అవకాశాన్ని యువత మిస్ చేసుకోవద్దని లోకేశ్ సూచించారు.

## ప్రజలు, దేవుడు.. అంతా చూసున్నారు

-మొదటిపేజీ తరువాయి

పాలన ఎక్కువ రోజులు కొనసాగదు" అని వైఎస్ జగన్ అన్నారు. ఇదిలా ఉంటే.. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఏపీఎఫ్‌టీవీడీసీ ఛైర్మన్‌గా పోసాని పని చేశారు. అయితే ఏపీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత ఆయన తన పదవికి రాజీనామా చేశారు. ఆపై ప్రెస్ మీట్ నిర్వహించి మరీ ఇకపై రాజకీయాలు మాట్లాడబోనని, వాటికి దూరంగా ఉంటానని ప్రకటించారు. అయితే.. అనూహ్యంగా హైదరాబాద్‌లో ప్రత్యక్షమైన అన్నమయ్య జిల్లా రాయచోటి పోలీసులు.. ఆయనపై కేసు నమోదైందని చెబుతూ అప్పటికప్పుడే ఆయన భార్యకు నోటీసులు అందజేసి వెంట తీసుకెళ్లారు. తన ఆరోగ్యం బాగోలేదని, భోజనం చేసి తానే వస్తానని చెప్పినా వినలేదు. ఈ క్రమంలో పోసాని కుటుంబ సభ్యులతోనూ రాయచోటి పోలీసులు దురుసుగా ప్రవర్తించారు. మరోవైపు పోసానిని ఎక్కడికి తీసుకెళున్నారనే విషయం కూడా చెప్పకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. గతంలో.. సినిమా పరిశ్రమపై విమర్శలు చేశారని జనసేన నేత మణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోసాని కృష్ణ మురళిపై అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లె పోలీస్ స్టేషన్లో కేసు నమోదైనట్లు తెలుస్తోంది. పోసానిపై 196, 353(2), 111 రెడ్‌విత్ 3(5) సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు.

## అక్రమ నిర్మాణాలకు మార్గదర్శకాలు విడుదల

-మొదటిపేజీ తరువాయి

వచ్చేలా చూడాలి. నిర్మాణం పూర్తయ్యే వరకు ప్లాన్ ప్రదర్శించేలా చర్యలు చేపట్టాలి. ఎప్పటికప్పుడు అధికారులు బిల్డింగ్ ప్లాన్, నిర్మాణాన్ని తనిఖీ చేయాలి. డీవియేషన్ సరిచేసే వరకు ఆక్యుపేషన్ సర్టిఫికెట్ ఇవ్వవద్దు. డీవియేషన్ ఉన్న నిర్మాణాలకు ఆక్యుపేషన్ సర్టిఫికెట్ ఇస్తే చర్యలు తీసుకోవాలి. నివాసయోగ్య ధ్రువపత్రం ఇస్తేనే తాగునీరు, డ్రైనేజీ, విద్యుత్ కనెక్షన్లు ఇవ్వాలి. అక్రమ నిర్మాణాలకు ట్రేడ్, బిజినెస్ లైసెన్స్‌లు జారీ చేయొద్దు. జోనల్ ప్లాన్‌లోనూ డీవియేషన్ లేకుండా నిర్మాణాలు ఉండేలా చూడాలి. నివాసయోగ్య పత్రం చూశాకే బ్యాంకులు నిర్మాణాలపై రుణాలు ఇవ్వాలి.

## ఓ వైపు రాజీనామాలు..మరో వైపు ఒత్తిళ్లు

**కడప :** నేతల వరుస రాజీనామాలు ఓవైపు టెన్షన్ పెడుతుంటే.. ఉన్న నాయకుల్లో ఆధిపత్య పోరు వైసీపీని మరింత కార్నర్ అయ్యేలా చేస్తోంది. మిగతా చోట్ల ఎలా ఉన్నా? జగన్ సొంత జిల్లాలోనే ఫ్యాన్ రెక్కలు చప్పుడు చేస్తున్నారనే గుసగుసలు వినిపిస్తున్నాయ్. లీడర్లను కాపాడుకోవడానికి జగన్..చాలా కష్టపడుతున్నారనే ప్రచారం జరుగుతోంది.జమ్మలమడుగులో కీలక నేతలు ఒకరిపై ఒకరు సాకులు చెప్పుకుంటూ పార్టీని డైలమాలో పడేస్తున్నారట. జమ్మలమడుగు రగడకు చెక్ పెట్టకపోతే ఉన్న పార్టీ కేడర్ జారుకునే పరిస్థితి కనిపిస్తోంది. మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి మధ్య.. జమ్మలమడుగు జగడం నడుస్తోంది. జగన్ ఎన్నిసార్లు సర్దిచెప్పినా.. పరిస్థితి మళ్లీ మొదటికే వస్తోందనే గుసగుసలు వినిపిస్తున్నాయ్.ఆ మధ్య సుధీర్ రెడ్డి, రామసుబ్బారెడ్డి మధ్య సయోధ్య కుదిర్చిన జగన్.. జమ్మలమడుగులో చెరో మూడు మండలాలు చూసుకోమని చెప్పి పంపించారు. ఎవరికి కేటాయించిన మండలాల్లో.. అప్పటి నుంచి వాళ్లు కార్యక్రమాలు చేసుకుంటూ వస్తున్నారు. ఐతే కొద్దిరోజుల పాటు అంతా బాగానే ఉంది. ఇన్నాళ్లు సైలెంట్‌గా ఉన్న మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి.. ఇప్పుడు జమ్మలమడుగు పార్టీ కార్యాలయానికి తరచుగా వస్తున్నారు.ఇదే మరోసారి చర్చకు దారి తీస్తుంది. మరోవైపు ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి పార్టీ కార్యక్రమాలతో పాటు? రైతు నిరసనలను అజెండాగా పెట్టుకుని తనకు కేటాయించిన మండలాల్లో పార్టీ బలోపేతం దిశగా ముందుకు వెళ్తున్నారు. ఇప్పుడు సుధీర్ రెడ్డి రాకతో వైసీపీ కేడర్ కన్ఫ్యూజన్‌లోకి వెళ్తున్నట్టు టాక్.రామసుబ్బారెడ్డికి కేటాయించిన మండలాల్లో.. ఇప్పుడు సుధీర్ రెడ్డి పర్యటించడం కొత్త చర్చకు దారి తీస్తోంది. లోకల్‌గా ఫ్యాన్ పార్టీకి ట్రబుల్ క్రియేట్ చేస్తోంది. సుధీర్‌రెడ్డి మీద వ్యతిరేకంతో ఉన్న కొందరు నేతలు.. ఎవరి దారి వారు చూసుకునేందుకు కూడా రెడీ అవుతున్నారట. వైసీపీ నుంచి జంప్ అయ్యే ప్రయత్నాలు కూడా మొదలుపెట్టారని ప్రచారం జరుగుతోంది. రామ సుబ్బారెడ్డి అసెంబ్లీ సమావేశాల్లో పాల్గొనడానికి వెళ్లారు. ఇలాంటి టైమ్‌లో జమ్మలమడుగులో సుధీర్ రెడ్డి పర్యటించగా.. ఈ విషయాలను పార్టీ కేడర్ జగన్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. తమకు ఒక్క లీడర్‌ను కేటాయించాలని కోరినట్లు టాక్. దానికి కొంత టైమ్ పడుతుందని.. త్వరలోనే అన్నీ సెట్ అవుతాయని చెప్పి వాళ్లను జగన్ తిరిగి పంపించినట్లు తెలుస్తోంది.ఏమైనా జమ్మలమడుగు ఆధిపత్య జగడం.. ఇప్పుడు వైసీపీని ప్రమాదంలో పడేసేలా ఉందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయ్. సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించకపోతే.. పార్టీ కేడర్ చేయి జారిపోయే ప్రమాదం ఉందనే హెచ్చరికలు వినిపిస్తున్నాయ్.

## తగ్గేదెలా... వైసీపీపై పవన్ యాక్షన

**విజయవాడ :** పవన్‌తో పెట్టుకుంటే ఏమవుతుందో.. పవన్ రంగంలోకి దిగితే ఎలా ఉంటుందో చెప్పడానికి.. అసెంబ్లీ సాక్ష్యంగా మారింది. ఒక్కో మాట.. ఒక్కో తూటాలా వినిపించింది. స్వరం మారేదే లేదు.. స్టాండ్‌లో మార్పు లేదు అన్నట్లుగా ఫ్యాన్ పార్టీని చెడుగుడు ఆడుకున్నారు పవన్. పొత్తుల నుంచి అసెంబ్లీలో వైసీపీ ఎత్తుల వరకు.. కొన్నింటికి క్లారిటీ, ఇంకొన్నింటికి తన మార్క్ వార్నింగ్ ఇచ్చారు. సేనాని ఈజ్ బ్యాక్ అనిపించారు.వైసీపీ, పవన్ యుద్ధం.. ఎప్పటికీ చల్లారనిది! అదే అనిపించింది అసెంబ్లీ సమావేశాల్లో డిప్యూటీ సీఎం మాటలు వింటే. నిజానికి ఎన్నికల ముందు ఫ్యాన్ పార్టీని పవన్.. అంశాలవారీగా చీల్చి చెండాడారు. డిప్యూటీ సీఎం అయ్యాక.. పాలనపై మీదే ఫోకస్ పెట్టి తన పని తాను చేసుకోపోతున్నారు. ఐతే వైసీపీ నుంచి మాత్రం విమర్శలు ఆగలేదు.కూటమిలో లుకలుకలు స్టార్ట్ అయ్యాయని.. పవన్ దూరం జరుగుతున్నారంటూ సోషల్‌మీడియా వేదికగా వైసీపీ ప్రచారం మొదలుపెట్టింది. ఐతే వాటిపై ఇన్నాళ్లు మౌనంగా ఉన్న పవన్.. అసెంబ్లీ సాక్షిగా విరుచుకుపడ్డారు. పాత పవన్‌ను గుర్తు చేశారు. అదే ఫైర్.. అదే దూకుడు.. తగ్గేదే లే, తగ్గింది లే అన్నట్లుగా పవన్ మాటలు వినిపించాయ్.అసెంబ్లీ సమావేశాల మొదటిరోజు 20 నిమిషాలు మాత్రమే సభకు హాజరైన వైసీపీ ఎమ్మెల్యేలు.. గందరగోళం క్రియేట్ చేశారు. స్పీకర్ పోడియం ఎదుట నిరసన తెలపడంతో పాటు.. గవర్నర్ ప్రసంగాన్ని అడ్డగించే ప్రయత్నం చేశారు. ఆ తర్వాత సభ నుంచి వాకౌట్ చేశారు. సభలో జగన్ తీరుపై.. పవన్ తీవ్రస్థాయిలో ఫైర్ అయ్యారు.ప్రతిపక్ష హోదా రాదని ఫిక్స్ అవ్వాలంటూ చురకలు అంటించారు. దీనిపై వైసీపీ రియాక్ట్ అవగా.. శాసనసభ వేదికగా పవన్ ఫైర్ అయ్యారు. వైసీపీ సభ్యుల తీరు చూస్తే టెర్రరిజం గుర్తుకు వచ్చిందంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. పేరెత్తి చెప్పకపోయినా.. వైసీపీ ప్రతీ మాటకు కౌంటర్ ఇచ్చారు. పవన్ మాటలు.. ఫ్యాన్ పార్టీకి తగలాల్సినచోట తగినట్లు అనిపించాయ్.వైసీపీ చేసిన రచ్చకు తాను క్షమాపణ చెప్తున్నానంటూ.. ఫ్యాన్ పార్టీని దిమ్మతిరిగే షాక్ ఇచ్చారు పవన్. ఇది రాజకీయంగా జనసేనకు కలిసివచ్చే అవకాశాలు లేకపోలేదు. కూటమి విషయంలో స్ట్రాంగ్ స్టేట్‌మెంట్ ఇచ్చారు. పదేళ్లు కూటమిగానే ఉంటాం.. అధికారం తమదే అన్న పవన్ ఇప్పుడు మరో ఐదేళ్లు పెంచారు.కూటమి ప్రభుత్వం 15ఏళ్లు కొనసాగుతుందని చెప్పారు.

# మాది మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం

- బడుగు బలహీన వర్గాలకు ఆర్థిక చేయూత
- పేదల కళ్ళల్లో ఆనందం చూడడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

నెల్లూరు స్వర్ణ సాగరం ఫిబ్రవరి 27

బడుగు బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా టిడిపి కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి . నెల్లూరు మాగుంట లే అవుట్ లోని విపిఆర్ నివాసంలో కోవూరు నియోజకవర్గ పరిధిలో"ప్రధానమంత్రి అను సూచిత్ జాతి అభ్యుదయ యోజన" (%ూహీూజీూ%) పథకం ద్వారా ఎంపిక అయిన 16 మంది ఎస్సీ సోదర సోదరీమణులకు 35 లక్షల రూపాయల చెక్కులు అందచేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ సామాజికంగా వెనుకబడ్డ ఎస్సీ సోదర సోదరీమణులను ఆర్థికంగా ఆదుకునేందుకు కేంద్రంలోని కూటమి ప్రభుత్వ సహకారంతో రాష్ట ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టిందన్నారు. బడుగు బలహీన వర్గాలకు అండగా నిలుస్తూ మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం అని ఆచరణలో నిరూపిస్తున్నారని ఆమె ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు కొనియాడారు. స్వయం ఉపాధి కల్పించే ఉద్దేశంతో ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసిందిగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి లబ్ధిదారులను కోరారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ పిడి నాగరాజకుమారి, పెన్నా డెల్టా చైర్మన్ జెట్టి రాజ గోపాల్ రెడ్డి, టిడిపి మండల నాయకులు ఇంతా మల్లారెడ్డి, బత్తుల హరికృష్ణ, ఎంవి శేషయ్య, రావెళ్ల వీరేంద్రనాయుడు,




బెజవాడ వంశి కృష్ణా రెడ్డి, అడపాల శ్రీధర్ రెడ్డిలతో పాటు నియోజకవర్గ పరిధిలోని వెలుగు సిసిలు పాల్గొన్నారు.

## "పేడూరు పిఎసిఎస్ లో పి పి సి కేంద్రాన్ని" పరిశీలించిన జిల్లా 'జాయింట్ కలెక్టర్ కార్తీక్'

తోటపల్లి గూడూరు స్వర్ణసాగరం ఫిబ్రవరి 27

లోని పేడూరు పిఎసిఎస్ లో ఏర్పాటుచేసిన పిపిసి కేంద్రాన్ని గురువారం జిల్లా జాయింట్ కలెక్టర్ కే కార్తీక్ తనిఖీ చేశారు.అమలవుతున్న ధాన్యపు కొనుగోలు ప్రక్రియను రికార్డులను పరిశీలించి అధికారులకు సూచనలు అందజేశారు ఈ సందర్భంగా రైతులతో సమావేశమై వారి సమస్యలను తెలుసుకున్నారు . రైతులు తమ సాధకబాధకాలను జెసికి వివరించడంతో ఆయన సానుకూలంగా స్పందించి ప్రభుత్వ దృష్టికి తెస్తానని తెలిపారు. జెసి తో పాటు జిల్లా సహకార శాఖ అధికారి బి గురప్ప సివిల్ సప్లై



కార్పొరేషన్ డి ఎం అర్జునరావు జిల్లా సప్లై ఆఫీసర్ అంకయ్య మండల తహసిల్దార్ కృష్ణ ప్రసాద్ పేడూరు పిఎసిఎస్ ఎంఏఓ శిరీష రాణి ఎస్ డి ఎల్ సి ఓ ఆదినారాయణ సీనియర్ ఇన్స్పెక్టర్ శివకుమార్ పేడూరు పిఎసిఎస్ సీఈవో పి రమణమూర్తి రైతు ప్రతినిధులు గూడూరు నారాయణ గంగపట్నం రమణయ్య ముత్యాల శ్రీనివాసులు దేవుళ్ళ శ్రీనివాసులు రెడ్డి తిరువళ్లూరు రామసుబ్బారెడ్డి మేనాటి శీనయ్య తలమంచి నాగేశ్వరరావురెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు

## జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు మూడు నెలల పొడిగింపు:జిల్లా కలెక్టర్



చిత్తూరు,స్వర్ణసాగరం,ఫిబ్రవరి27

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు ముగుస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల కాలపరిమితిని మూడు నెలలు పాటు మార్చి 01, 2025 నుండి మే 31,2025 వరకు లేదా కొత్త కార్డులు జారీ ప్రక్రియ చేయడం గానీ ఏది ముందు జరిగితే అప్పటివరకు పొడిగింపు ఉత్తర్వులు జారీ చేసినట్లు సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు హిమాన్షు శుక్లా ఐ ఏ ఎస్ వారు గురువారం నాడు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని, ప్రస్తుతం ఫిబ్రవరి 28,2025 నాటికి అక్రిడిటేషన్ కార్డులు కలిగి పనిచేయుచున్న పాత్రికేయులకు మాత్రమే మార్చి 01,2025 నుండి మే 31,2025 వరకు అక్రిడేషన్ పొడిగింపు సౌకర్యం కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ మరియు డిఎంఏసి చైర్మన్ సుమిత్ కుమార్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు.

## "భక్తులను ఆకట్టుకున్న కోడూరు "నంది సేవ"

నందీశ్వరుని గ్రామోత్సవం

ఉభయకర్తకు అభినందనలు తెలిపిన భక్తులు

తోటపల్లి గూడూరు సువర్ణ సాగరం ఫిబ్రవరి 27



మహాశివరాత్రి ని పురస్కరించుకొని మండలంలోని కోడూరు శ్రీ ప్రసన్న విశ్వేశ్వర శ్రీ కోటేశ్వర స్వామి ఆలయంలో బుధవారం మహాశివరాత్రి రాత్రి నిర్వహించిన నంది సేవ అలంకరణ భక్తులను విశేషంగా ఆకర్షించిందిఉభయకర్త తూపిలి విశ్వనాథరెడ్డి కుటుంబీకులు ఈ నందిసేవ కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా వైభవంగా నిర్వహించడం పట్ల భక్తులు ఉభయకర్తకుఅభినందనలు వ్యక్తం చేశారుఉభయ కర్త కుటుంబీకులు గ్రామోత్సవాల్లో పూర్తిగా పాల్గొని నంది సేవను విజయవంతం చేశారుగురువారం నిర్వహించిన రథోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆ పరమశివుని వేడుకున్నారు

## తెలంగాణ ఉద్యమకారులకు గుర్తింపు

- రాష్ట్ర కమిటీ పదవుల నియమాకం

స్వర్ణసాగరం డోర్నకల్ ఫిబ్రవరి 27



ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర మలిదశ ఉద్యమంలో జీవితాలను పణంగా పెట్టి ఉద్యమమే ఊపిరిగా పోరాడిన ఉద్యమకారులకు పదవులు వరించాయి.గురువారం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు జిల్లా,పట్టణ, మండల స్థాయి కమిటీ నియామకాలు జరిపారు.మానుకోట జిల్లా కార్యదర్శిగా శీలం శ్రీనివాస్,ఉపాధ్యక్షుడిగా మేకల రామారావు,పట్టణ అధ్యక్షులు గా మామిడి నాగరాజు, నియమాకమైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యమకారులందరికీ అభినందనలు వెల్లువ పోటెత్తుతుంది.

## వైభవంగా ప్రాకారోత్సవం

కాణిపాకం ,ఫిబ్రవరి 27 స్వర్ణసాగరం



వైభవంగా ప్రాకారోత్సవం. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం అనుబంధం దేవాలయమైన శ్రీ మణికంఠేశ్వర స్వామి వారి ఆలయం నందు బుధ వారం రాత్రి శివరాత్రి సందర్భంగా ఉదయం శివపార్వతులను వైభవంగా ప్రాకారోత్సవం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమం నందు దేవస్థానం అధికారులు, ఉభయదారులు కాణిపాకం చెందిన విజయ్, మూర్తి, భక్తులు, అధిక సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు పుట్టినిలు డోర్నకల్



- శ్రీ హనుమాన్ వ్యాయామశాల ప్రారంభం
- కోచ్ కొత్త రాంబాబు

స్వర్ణసాగరం డోర్నకల్ ఫిబ్రవరి 27

డోర్నకల్ ప్రాంతంలో 1987 నుంచి శ్రీ హనుమాన్ వ్యాయామశాల స్థానిక పౌరులకు తర్ఫీదు అందిస్తుందని కోచ్ కొత్త రాంబాబు అన్నారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన కాంగ్రెస్ జిల్లా నాయకులు నూకల అభినవ్ రెడ్డి వ్యాయామశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎందరో క్రీడాకారులకు పుట్టినిలైన డోర్నకల్ గడ్డపై స్థానిక పౌరులకు శ్రీ హనుమాన్ వ్యాయామశాల మళ్లీ అందుబాటులోకి తెచ్చినట్లు పేర్కొన్నారు.పూర్వ వైభవం తెచ్చుటకు యువతకు తర్ఫీదు చేయుటకు కోచ్ రాంబాబు సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు. పట్టణాధ్యక్షుడు కాల సుమేర్, ఉపాధ్యక్షుడు ఎల్లావుల హరికృష్ణ, మామిడి నాగరాజు, అశోక్, మాజీ సర్పంచ్ రామ్ లాల్, దాసరి నాని యాదవ్,తదితరులు ఉన్నారు

## మార్చ్ 1నకృషీ విజ్ఞాన కేంద్రం నెల్లూరు నందు శాస్త్రీయ సలహామండలి సమావేశం



నెల్లూరు స్వర్ణ సాగరం ఫిబ్రవరి 27

కృషి విజ్ఞాన కేంద్రం, నెల్లూరు నందు శనివారం అనగా 01-03-2025 తేదిన శాస్త్రీయ సలహామండలి సమావేశం నిర్వహిస్తున్నట్లు కె.వి.కె. సమన్వయ కర్త డా. జి. లలిత శివ జ్యోతి ఒక ప్రకటనలో తెలిపారు. కావున ఈ సమావేశానికి రైతులు పాల్గొని వివిధ పంటలలో గల సమస్యలను శాస్త్రవేత్తలతో చర్చించి సలహాలు సూచనలు తెలుసుకోవాలని సమన్వయ కర్త తెలిపారు.

## శివరాత్రి పండుగ సందర్భంగా భరతనాట్యంలో పాల్గొన్న షన్విక

ప్రశంస పత్రం అందుకుంటున్న షన్విక

కాణిపాకం, ఫిబ్రవరి 27 స్వర్ణ సాగరం




శివరాత్రి సందర్భంగా భరతనాట్యం కార్యక్రమంలో పాల్గొన్నారు షన్విక. కాణిపాకం ఐరాల మండలం వేద గిరి వారి పల్లి పంచాయతీ జనసేన పార్టీ వైస్ సర్పంచ్ సీనియర్ నాయకులు తిరుమల హరినాథ్, కుమార్తె షన్విక, యోగి మల్లవరం శివరాత్రి పండుగ సందర్భంగా తిరుచానూరు గుడిలో భరతనాట్యంలో కార్యక్రమంలో పాల్గొన్న షన్విక , నాట్యం ప్రదర్శించిన షన్విక కి ప్రశంసా పత్రం అందజేసిన డాన్స్ మాస్టర్ ఉమా. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, చిన్మయ విద్యాలయ,ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, భక్తులు, తిరుమల హరినాథ్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి

చిత్తూరు నెల్లూరు అనంతపురం

విలేకరులు కావలెను

సంప్రదించండి : 9440352036

## తారక రామనగర్ లో ఆంజనేయ స్వామి గుడి దగ్గర అన్నదానం



రేణిగుంట స్వర్ణ సాగరం ఫిబ్రవరి 27

రేణిగుంట మండలంలోని తారక రామ్ నగర్ లో ఆంజనేయస్వామి ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా దివాకర్ కుటుంబ సభ్యులు గత నాలుగు సంవత్సరాలుగా 500 మంది పైగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా ఈ మహాశివరాత్రి పర్వదినాన ఇంకా రాలేను రోజుల్లో మహాశివరాత్రి పర్వదినాన్ని ఘనంగా జరుపుకుంటామని తెలియజేశారు. ఆలయ కమిటీ సభ్యులు స్వామివారికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. అలంకరణాలు చేశారు, తారక రామ నగర్ ప్రజలు పెద్ద ఎత్తున భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. తారక రామనగర్ గుడి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశ్రామిక వేత్త గంగా ప్రసాద్ ఆర్థిక సహాయంతో ఆసుపత్రి అంబులెన్స్ మరమ్మతులు



సత్యవేడు స్వర్ణ సాగరం ఫిబ్రవరి 27

సత్యవేడు ప్రభుత్వ ఆసుపత్రిలో గత సంవత్సరం నుండి మరమ్మత్తులు గురై మూలకు చేరిన అంబులెన్స్ ని తెదేపా నాయకుడు, పారిశ్రామిక వేత్త గంగా ప్రసాద్ , ఆర్థిక సహాయంతో సత్యవేడు తెదేపా రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ , క్లస్టర్ ఇంచార్జ్ శివకుమార్ చొరవతో అంబులెన్స్ మరమ్మత్తులు జరిపి వినియోగంలోకి తీసుకొచ్చారు. రూ: లక్ష రూపాయలు తెదేపా నాయకులు పారిశ్రామికవేత్త గంగా ప్రసాద్ గారు సొంత నిధులతో అంబులెన్స్ కోసం కొత్త సీల్ టైర్లు, ఆయిల్ సర్వీస్, గ్లాస్ ,ఇన్సూరెన్స్ తదితర ఏర్పాటు చేయడంతో అంబులెన్స్ వినియోగంలోకి వచ్చింది. గురువారం సిహెచ్ ఆవరణలో పలువురు తెదేపా నాయకులు అంబులెన్స్ ను లాంఛనంగా ప్రారంభించి ఆసుపత్రికి అప్పగించారు. అంబులెన్స్ వినియోగంలోకి రావడంతో స్థానికులు ,ప్రజలు, రోగులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల ప్రధాన కార్యదర్శి శివయ్య , సిహెచ్ సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ ,ఆసుపత్రి కమిటీ సభ్యులు శోభ, నాయకులు పామాజీ వాసు ,ఆది, కోనయ్య, శివానందం తదితరులు పాల్గొన్నారు

## తాగునీటి సమస్యలను పరిష్కరించండి "జడ్పీ చైర్మన్"



వి కోట స్వర్ణ సాగరం ఫిబ్రవరి 27:-

చిత్తూరు జిల్లావి.కోట మండలం లో వేసవికాలం ప్రారంభం అవ్వడంతో ఎండలు ఎక్కువగా ఉండటం వలన మండలంలోనిపలు ప్రాంతాలలో త్రాగునీటి సమస్య ఏర్పడడంతో ఉమ్మడిచిత్తూరు జిల్లా జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు (వాసు) వి.కోట ఎంపిడిఓ కార్యాలయం నందు సమావేశం ఏర్పాటు చేశారు.పలు గ్రామాలలో ఉన్న నీటి సమస్యలపై స్పందించి తక్షణ చర్యలు చేపట్టాలని ఉన్నతాధికారులకుఆదేశాలు జారీ చేశారు. మండలంలోని చుట్టుపక్కల ఏ ప్రాంతంలోనైనా తాగునీటి సమస్య ఏర్పడినచో వెంటనే తన దృష్టికి తీసుకురావాలని అధికారులకు ఆదేశించారు. తక్షణమే వాటిని జడ్పీ నిధుల ద్వారా ఆ సమస్యలను పరిష్కరిస్తానని ఆయన తెలిపారు. అలాగే పల్లెలలో మురుగునీటి కాలువలు త్రాగునీటి పైపులైన్లు మరమ్మత్తులు ఉన్న యెడల తొందరగా వాటిని రిపేరు చేయాలని అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఈశ్వర్,జడ్పీ చైర్మెన్ తనయుడు వైకాపా యువ నాయకుడు అమర్నాథ్ శ్రీనివాసుల,పాపేపల్లి వార్డ్ మెంబర్ మోహన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ కక్ష సాధింపే లక్ష్యంగా అక్రమ అరెస్టులు

## మడకశిర నియోజకవర్గం వైస్సార్సీపీ ఇంచార్జ్ ఎస్ ఎల్ ఈరలక్కప్ప

గుడిబండ స్వర్ణ సాగరం ఫిబ్రవరి 27



శివరాత్రి పూట రెడ్ బుక్ రాజ్యాంగంలో రెచ్చిపోతున్న నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం. రాజకీయ కక్ష సాధింపే లక్ష్యంగా అక్రమ అరెస్టులు పోసాని కృష్ణమురళిని హైదారాబాద్ లోని ఆయన ఇంట్లోకి అక్రమంగా చొరబడి అరెస్టు చేసిన పోలీసులు.. ఇప్పటికే రాజయికీయాలకి దూరంగా ఉన్న పోసాని.. ఆరోగ్యం బాగోలేదని ఆయన సతీమణి చెప్పినా వినకుండా దురుసుగా ప్రవర్తించిన ఏపీ పోలీసులు. పోసాని అరెస్టు విషయంలో పోలీసుల డబుల్ గేమ్ అరెస్టు నోటీసులో రేపటి తేదీ వేశారు. మరో వైపు కుటుంబ సభ్యులకు ఇచ్చిన అరెస్టు సమాచారంలో అన్నమయ్య జిల్లా సంబేపల్లి పోలీస్ స్టేషన్ గా పేర్కొన్నారు. కాని ఆయన కుటుంబ సభ్యులకు పోలీసులు ఇచ్చిన ఫోన్ నంబర్ లో ఓబులవారిపల్లి పోలీస్ స్టేషన్ అని చెప్పారు. న్యాయపరమైన వెసులుబాటు రానీయకుండా రెండు చోట్ల నుండి కేసును డ్రైవ్ చేస్తున్నటుగా అనుమానాలు. రేపటి డేట్ లో అరెస్టు చేస్తున్నట్టు కుటుంబ సభ్యులకు సమాచారం నోటీస్ ఇచ్చి ఈరోజే అక్రమంగా అరెస్టు చేయడం ఏంటి పోలీసులు కూటమి ప్రభుత్వం ఒక రౌడీలా, గూండాలా ప్రవర్తిస్తోంది. ప్రజల హక్కులు కాలరాస్తోంది. రాజకీయాలు వదిలేశాను..గతంలో తప్పు మాట్లాడితే క్షమించండి అని అన్నా.. వదలరా..? ఆరోగ్యం బాగాలేదు అన్నా టైం ఇవ్వరా? గతంలో మోడీ ని ,అమిత్ షా ని నారా చంద్రబాబు నాయుడు తిట్టలేదా..? అప్పుడు చంద్రబాబుని అర్ధరాత్రి అరెస్ట్ చేశారా..?మేము చెప్పినట్టే జరగాలని ఈ ప్రభుత్వం శాసిస్తే ఈ ప్రభుత్వానికి మరణ శాసనం తప్పదు. 27వ తేదీన నోటీసుంటే 26వ తేదీన పోసాని ని అరెస్ట్ చేయడం విడ్డూరం. కూటమి పాలకులు రెడ్ బుక్ ప్రకారం అరెస్టులు చేయడం కాకుండా.. ఈ తెలివితేటలను సక్రమంగా వాడి ప్రజలకు ఉపయోగపడే పని ఏదైనా చేయాలి. రాష్ట్రంలో అరాచక పాలన తప్ప ప్రజా పరిపాలన లేదు. రోజుకు ఒకరిని అక్రమ అరెస్ట్ చేస్తున్నారు. పోసాని మురళీకృష్ణ ని అరెస్ట్ చెయ్యడం అక్రమం. రానున్న కాలంలో మీకు కూడా ఇదే పరిస్థితి ఉంటుంది. పోసాని అక్రమ అరెస్టును ఖండిస్తున్నాం. ప్రశ్నించే ప్రతి గొంతును నొక్కాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం. ఈ ప్రభుత్వాన్ని తెచ్చుకున్నందుకు బాధపడుతున్నాం అంటూ విద్యార్థులు, ప్రజలు రోడ్లెక్కిన నేపథ్యంలో...కూటమి వైఫల్యాలను ప్రతిపక్ష వైసీపీ ఎండగడుతున్న సందర్భంలో మరో డైవర్షన్ కోసమే పోసాని ని అరెస్ట్ చేశారు. న్యాయస్థానాలను లెక్కచేయని తనంలో ఈ ప్రభుత్వం ఉంది. పోసానిని అక్రమంగా అరెస్ట్ చేశారు. పోసాని అంశంలో బీఎన్ఎస్ 111 సెక్షన్ వర్తించదు.ఇలాంటి తప్పుడు రాజకీయాలను చంద్రబాబు ప్రోత్సహిస్తే అవే తప్పులు మిమ్మల్ని పట్టి పీడిస్తాయి. మీరు టార్గెట్ చేసిన వ్యక్తులపై మీ కార్యకర్తలతో కేసులు పెట్టిస్తున్నారు. వైయస్ జగన్ వెళ్లేదాకా మిర్చిరైతులు గోడు మీకు పట్టద.అని కూటమి ప్రభుత్వం పై ఈరలక్కప్ప విరుచుకుపడ్డారు.

# పోసాని అక్రమ అరెస్టును ఖండిస్తున్నాం:

## వైఎస్ఆర్సిపి అధికార ప్రతినిధి ఆనంద రంగారెడ్డి

మడకశిర స్వర్ణ సాగరం ఫిబ్రవరి 27



రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తూ అక్రమ అరెస్టులతో వేధింపులకు గురి చేస్తున్నారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ఆనందరంగారెడ్డి పేర్కొన్నారు. పోసాని కృష్ణ మురళి అక్రమ అరెస్టు ఖండిస్తున్నామని పేర్కొన్నారు. న్యాయస్థానం అనేకమార్లు బి.ఎన్.ఎస్111 సెక్షన్ లు వర్తించవని పేర్కొన్నప్పటి కీ కూడా ఆ వ్యవస్థలను కూడా పట్టించుకోకుండా అవే సెక్షన్ల తో అక్రమ కేసు లు నమోదు చేసి ప్రతిపక్ష పార్టీల నాయకులను కళాకారులను వేధిస్తూ న్యాయ వ్యవస్థ వ్యాఖ్యలను కూడా పట్టించుకోవడంలేదని ఆయన పేర్కొన్నారు. ప్రజలు భక్తిశ్రద్ధలతో పండుగల కూడా జరుపుకోకుండా అరెస్టులతో ప్రజల మనోభావాలను కూడా కించపరుస్తూ ప్రభుత్వం వ్యవహరిస్తుందని, పోసాని రాజకీయాలకు దూరంగా ఉంటున్నానని ప్రకటించిన వెంటాడి వేధిస్తున్నారనీ పేర్కొన్నారు. పోసాని అక్రమ అరెస్టును ఖండిస్తున్నాం. ప్రశ్నించే ప్రతి గొంతును నొక్కాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం. ఈ ప్రభుత్వాన్ని తెచ్చుకున్నందుకు బాధపడుతున్నాం అంటూ విద్యార్థులు, ప్రజలు రోడ్లెక్కిన నేపథ్యంలో...కూటమి వైఫల్యాలను ప్రతిపక్ష వైసీపీ ఎండగడుతున్న సందర్భంలో మరో డైవర్షన్ కోసమే పోసాని ని అరెస్ట్ చేశారు. టీడీపీ, జనసేన నాయకులు చెప్పినట్టు పోలీసులు నడుచుకుంటున్నారు. తప్పుడు కేసులు పెట్టి, అక్రమ అరెస్టులు చేస్తున్నారు. ఒక జనసేన ఛోటా నాయకుడు కంప్లైంట్ ఇచ్చాడని పోసానిని అరెస్ట్ చేశారు. కనీసం దుస్తులు మార్చుకునే అవకాశం లేకుండా, భోజనం కూడా చేయనీకుండా అర్ధరాత్రి బలవంతంగా తీసుకెళ్లారు. అధికార పార్టీ తొత్తులుగా పనిచేస్తున్న పోలీసులను తప్పకుండా కోర్టుకు ఈడుస్తాం. అని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది.

# నేడు హేంజేరు సిద్దేశ్వర స్వామి అగ్నిగుండం



అమరాపురం స్వర్ణ సాగరం ఫిబ్రవరి 27

మండల పరిధిలో పవిత్ర పుణ్యక్షేత్రమైన హేమావతి హేంజేరు సిద్దేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా నేడు అగ్నిగుండం కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు దేవదాయ శాఖ ఈవో బి. నరసింహారాజు, ఉత్సవ కమిటీ చైర్మన్ కే. కరేగౌడ్ లు తెలిపారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా విచ్చేసే భక్తులకు అన్ని వసతులను ఏర్పాటు చేసినట్లు ఉత్సవ కమిటీ చైర్మన్ కరేగౌడ్ తెలిపారు. అదేవిధంగా గ్రామపంచాయతీ తరపున పారిశుధ్యం మౌలిక వసతులు కల్పించడానికి కృషి చేస్తున్నట్లు సర్పంచ్ తిప్పేస్వామి, గ్రామ కార్యదర్శి నరేష్ బాబు తెలిపారు. అదేవిధంగా ఉత్సవాల సందర్భంగా వాహనాల పార్కింగ్ మరియు ఇతర వసతులపై సీనియర్ నాయకులు కుమార్ స్వామి గొల్లమారనపల్లి రామచంద్రప్ప జయకుమార్ శివకుమార్, ఓంకార్ స్వామి, కృష్ణమూర్తి తిమ్మన్న, రామచంద్రప్ప తదితరులు ఏర్పాటు చేశారు.

# ఓటు హక్కును వినియోగించుకున్న గొట్టిపాటి లక్ష్మి, కడియాల లలిత్ సాగర్

దర్శి, స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 27:



నరసరావుపేటలో మున్సిపల్ హైస్కూల్ నందు బూత్ నెంబర్ 373 లో దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ గురువారం ఎమ్మెల్సీ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు ఆరేళ్ల రాష్ట్ర అభివృద్ధి భవిష్యత్తుకు మీ ఓటు ఉత్తమిస్తుందని, ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యంగా విద్యావంతులైన పట్టబద్ధుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు విలువ తెలుసుకొని ప్రతి ఒక్కరు ఓటు వేయాలని, అభివృద్ధికి బాటలు వేయాలని ఆమె పిలుపునిచ్చారు.

# శ్రీ కాట కోటేశ్వర స్వామిని దర్శించుకున్న శ్రీరామ్

## వీరనారాయణస్వామి ఉత్సవంలో పాల్గొన్న శ్రీరామ్

## ఎడ్ల బండి పై ఆలయం చుట్టూ ప్రదక్షణలు

## పరమశివుని ఆశీస్సులు ప్రజలపై ఉండాలని ఆకాంక్ష

ధర్మవరం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 27:



ధర్మవరం నియోజకవర్గంలో శివరాత్రి సందర్భంగా పలు ఆలయాల్లో జరిగిన ఉత్సవాల్లో తెలుగుదేశంపార్టీ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ పాల్గొన్నారు. ముందుగా ముదిగుబ్బ మండలం సంకేపల్లి పంచాయతీలోని గొంగట లింగయ్యగారి పల్లిలో జరిగిన వీర నారాయణస్వామి ఉత్సవానికి హాజరయ్యారు. శ్రీరామ్ కు ఆలయ నిర్వాహకులు, గ్రామ పెద్దలు, గ్రామస్థులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వాగతం పలికారు. ఆలయంలో వీరనారాయణస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తర్వాత ఎడ్లబండి పై ఆలయం చుట్టూ ప్రదక్షణలు చేశారు. ఆ తర్వాతి చిల్లవారిపల్లి శ్రీ కాట కోటేశ్వర స్వామి క్షేత్రాన్ని ఆయన సందర్శించారు. జిల్లాలో నలుమూలలు నుంచే కాకుండా రాయలసీమలోని పలు ప్రాంతాల నుంచి భక్తులు తరలి రావడంతో క్షేత్రం కిక్కిరిసిపోయి కనిపించింది. ఆలయ నిర్వాహకులు, పూజా కార్యక్రమాలు నిర్వహించే వారు శ్రీరామ్ కు ఘనస్వాగతం పలికారు. ముందుగా కాటమయ్యస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు, అధికారులతో ఉత్సవాలకు సంబంధించిన ఏర్పాట్ల గురించి తెలుసుకున్నారు. ఆలయానికి వచ్చిన భక్తులను శ్రీరామ్ పలుకరించారు. భక్తులు సంయమనంతో ఉండి స్వామి వారిని దర్శించుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మవరం నియోజకవర్గ ప్రజలపై స్వామి వారి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు.

# కొనకనమిట్ల,పొదిలి పోలీస్ స్టేషన్ లను ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ ఏ.ఆర్.దామోదర్








## పొదిలిలోని శ్రీ పార్వతీదేవి సమేత నిర్మమహేశ్వరరావు స్వామీ దేవాలయం వద్ద భద్రత, బందోబస్త్ ఏర్పాట్లను స్వయంగా పరిశీలించిన ఎస్పీ

పొదిలి స్వర్ణ సాగరం ఫిబ్రవరి 27:

కొనకనమిట్ల, పొదిలి పోలీస్ స్టేషన్ లను గురువారం జిల్లా ఎస్పీ ఆకస్మికంగా సందర్శించి, తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలలో భాగంగా స్టేషన్ పరిసరాలను, విధుల్లో ఉన్న సిబ్బంది పనితీరు, డ్యూటీల కేటాయింపు, మహిళ సహాయక కేంద్రం, ఫిర్యాదుల స్వీకరణ విధానం తదితర అంశాలను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతలు పరిరక్షణ, నేర నియంత్రణకు తీసుకుంటున్న చర్యలపై, ఇతర ప్రాధాన్యత గల విషయాలపై ఆరా తీసి పలు సూచనలు చేసారు. స్టేషన్లో పెండింగ్ కేసులపై దృష్టి సారించి త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పోలీసు స్టేషన్ కు ఫిర్యాదు చేయుటకు వచ్చే ఫిర్యాదులుదారులు పట్ల మర్యాదపూర్వకంగా మాట్లాడి వారి యొక్క సమస్య తెలుసుకొని వెంటనే విచారణ చేసి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఎస్పీ సూచించారు. నేరాలు నియంత్రణకు సి.సి డ్రోన్ కెమెరాల ఏర్పాటు ఆవశ్యకతను తెలియచేస్తూ ప్రజలకు అవగాహన కల్పించాలని, వీలైనంత తక్కువ సమయంలో సి.సి కెమెరాలను అమర్చుకునేలా చూడాలన్నారు. అలాగే పొదిలి పట్టణంలో నిర్మాణంలో ఉన్న పొదిలి పోలీస్ సర్కిల్ నూతన కార్యాలయ భవనాన్ని జిల్లా ఎస్పీ సందర్శించి, నిర్మాణ పనుల్లో నాణ్యతను పరిశీలించి పలు సూచనలు చేసారు. మహాశివరాత్రి మహోత్సవాల్లో భాగంగా పొదిలిలోని శ్రీ పార్వతీ దేవి సమేత నిర్మమహేశ్వరరావు స్వామి దేవస్థానం నందు రథోత్సవం సందర్భంగా గురువారం జిల్లా ఎస్పీ ఆలయాన్ని దర్శించుకొని, ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. తరువాత ఆలయ పరిసరాలు, దర్శనానికి వెళ్లే ప్రవేశ, ఎగ్జిట్ క్యూలైన్లు, రథోత్సవం జరిగే మార్గాల వద్ద భద్రతా బందోబస్తు పై అధికారులకు పలు సూచనలు తెలియచేసినారు. దర్శనానికి భారీ సంఖ్యలో విచ్చేసే భక్తులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని, వాహన రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చర్యలు చేపట్టాలన్నారు. పోలీస్ సిబ్బంది అందరూ విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని, వేడుకల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రతి ఒక్కరు ఎవరికి నియమించిన స్థానంలో ఉంటూ భక్తులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి రథోత్సవం జరిగే సమయంలో ఎలాంటి తోపులాట్లు, అవాంతరాలు జరగకుండా రథోత్సవం వేడుక విజయవంతంగా ముగిసేలా సమన్వయం, సమయస్ఫూర్తి తో విధులు నిర్వర్తించాలని సిబ్బందికి జిల్లా ఎస్పీ సూచించారు. రథోత్సవం జరిగే ప్రాంతంలో సిసి డ్రోన్ కెమెరాల నిఘా ఏర్పాటు చేశామన్నారు. జిల్లా ఎస్పీ వెంట అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె. నాగేశ్వరరావు, దర్శి డిఎస్పి లక్ష్మీనారాయణ, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, పొదిలి సిఐ వెంకటేశ్వర్లు, పొదిలి ఎస్సై వేమన, తర్లుపాడు ఎస్సై బ్రహ్మనాయుడు, సిబ్బంది ఉన్నారు.

# స్థిరమైన అభివృద్ధి లక్ష్యాల సాధనలో ఎన్ జి ఓ ల పాత్ర కిలకం



## చైర్మన్ అబ్దుల్ గఫార్

కనిగిరి స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 27:

ప్రపంచ ఎన్ జి ఓ దినోత్సవమును పురస్కరించుకొని గురువారం గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కనిగిరి పట్టణంలోని వైష్ణవి డిగ్రీ మహిళా కళాశాల నందు ప్రపంచ ఎన్ జి ఓ (ప్రభుత్వేతర సంస్థ) దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన న్యాయవాది,కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ ఎన్ జి ఓ లు (ప్రభుత్వేతర సంస్థలు) దేశ అభివృద్ధిలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని అన్నారు.సమాజ శ్రేయస్సు కోసం ప్రపంచవ్యాప్తంగా జరిగే సామాజిక మార్పులలో అవి ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని తెలిపారు. కరోనా, తుఫాన్ వంటి విపత్తుకాలంలో స్వచ్ఛంద సంస్థల సేవలు మరువలేనివని వారి సేవలను అభినందించారు. ప్రపంచవ్యాప్తంగా సామాజిక మార్పును సాధించడంలో, సమాజాలను మెరుగుపరచడంలో ఎన్జిఓల కీలక పాత్రను గుర్తించడానికి ప్రపంచ ఎన్జిఓల దినోత్సవాన్ని జరుపుకుంటారని తెలిపారు. నేటి యువత రేపటి నాయకులు మాత్రమే కాదని వారు నేటి మార్పుకు స్వచ్ఛందంగా నాంది పలకాలని అన్నారు. గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు మాట్లాడుతూ గ్లోబల్ వార్మింగ్ ప్రభావాలను తగ్గించడానికి పర్యావరణాన్ని పరిరక్షించడానికి నేడు ప్రభుత్వాలు తీసుకునే చర్యలపైనే తమ భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని యువత అర్థం చేసుకొని సామజిక సేవలో యువత ముందుకు రావాలని కోరారు. ఆరోగ్యం, విద్య, ప్రకృతి వ్యవసాయం, పర్యావరణం, సుస్థిర అభివృద్ధి లక్ష్యసాధన పై లాభాపేక్ష లేకుండా పనిచేస్తున్న ఎన్ జి ఓ ల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో కళాశాల కరస్పాండెంట్ రామన విజయలక్ష్మి,ఆధ్యాపక బృందం, విద్యార్థినిలు, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# వంద మందితో బ్రహ్మోత్సవాల్లో గట్టి బందోబస్తు





అమరాపురం స్వర్ణ సాగరం ఫిబ్రవరి 27

హేమావతి హేంజేరు సిద్దేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో సత్యసాయి జిల్లా ఎస్పీ రత్న మరియు పెనుగొండ డిఎస్పి వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు వంద మంది సిబ్బందితో గట్టి బందోబస్తును ఏర్పాటు చేసినట్లు మడకశిర సిఐ రాజకుమార్ తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో ఒక డిఎస్పీ తో పాటు ముగ్గురు సీఐలు 6 మంది ఎస్ఐలతో పాటు 100 మంది పోలీస్ కానిస్టేబుల్ లతో గట్టి బందోబస్తును ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. స్పెషల్ పార్టీ పోలీసులు కూడా బ్రహ్మోత్సవాల్లో బందోబస్తును నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ముఖ్యంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు కూడా పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు.

# ప్రశాంతంగా కాటి కోటేశ్వర స్వామి శివరాత్రి ఉత్సవాలు

- కంటిపై కునుకు లేదు భక్తుల భద్రత మరువలేదు
- జిల్లా ఎస్పీ, కలెక్టర్ ప్రత్యేక చొరవ
- రాత్రంతా చిల్లవారిపల్లిలోనే జాగరణ
- గంట గంటకూ గ్రామస్తులతో సంప్రదింపులు
- పోలీస్, రెవెన్యూ, దేవాదాయ శాఖధికారు ముందస్తు ప్రణాళిక
- గుర్రాలు, ఆభరణాలు దేవాలయానికి తీసుకెళ్లి దిగ్విజయంగా పూజలు



**ధర్మవరం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 27:**

కాటి కోటేశ్వర స్వామి ఆలయం గత కొన్నేళ్లుగా అనేక వివాదాలకు ఆందోళనలకు నిలయం. ప్రతి ఏటా శివరాత్రి వచ్చిందంటే భక్తులలోనూ ప్రజలలోనూ తీవ్ర ఆందోళన నెలకొనేది. రెండు వర్గాల మధ్య పూజలకు సంబంధించిన విషయంలో నెలకొన్న వివాదం పలు సందర్భాల్లో అనేక గొడవలకు దారితీసింది. అయితే ఈసారి మాత్రం కాటి కోటేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి ఉత్సవాల ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ముగిశాయి. ఇందుకు ప్రధాన కారణం జిల్లా ఎస్పీ వి.రత్న ఆదేశాల మేరకు ధర్మవరం, పెనుగొండ డిఎస్పి లు హేమంత్ కుమార్, స్పెషల్ బ్రాంచ్ అధికారులు, ధర్మవరం పోలీస్ అధికారులు రెవిన్యూ దేవాదాయ శాఖ అధికారులు గత 15 రోజుల్లో ముందే కాటి కోటేశ్వర దేవాలయాన్ని సందర్శించి గ్రామస్తులతో మాట్లాడి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడమే కాకుండా ప్రత్యేక పోలీసు పోలీస్ బలగాలను రంగం లోకి దింపారు. జిల్లా కలెక్టర్ తో కలిసి చట్టరీత్యా జిల్లా ఎస్పీ చేపట్టిన ముందస్తు చర్యలు, స్థానికులతో చేసిన సంప్రదింపులు సత్ఫలితాలిచ్చాయి. దీంతో విగ్రహాల ఊరేగింపు విషయంలో తలెత్తిన వివాదం జిల్లా ఎస్పీ వి.రత్న జిల్లా కలెక్టర్ చేతన్ కంటిపై కునుకు లేకుండా భక్తుల భద్రతే లక్ష్యంగా ప్రత్యేక చొరవతో ఈ ఉత్సవాల నిర్వహణలో పాలు పంచుకోవడంతో ఎటువంటి గొడవలు లేకుండా ప్రశాంతంగా శివరాత్రి ఉత్సవాలు ముగిశాయి. తాడిమర్రి మండలంలో వెలసిన కాటి కోటేశ్వర స్వామి దేవాలయంలో ప్రతి ఏటా శివరాత్రి ఉత్సవాల సందర్భంగా పెద్ద ఎత్తున ఉత్సవాలు నిర్వహిస్తారు. సాధారణంగా ఈ ఉత్సవాలు మొదలయ్యే కావాలంటే చిల్లవారిపల్లి గ్రామం నుండి చెక్క గుర్రాలు ఆభరణాలు చిల్లి వారి పల్లి గ్రామం నుండి కాటి కోటేశ్వర క్షేత్రం వరకు ఊరేగింపుగా రావాలి ఆలయంలో అలంకరణ చేసిన అనంతరం పూజా కార్యక్ర మంలో మొదలవుతాయి. అయితే ఈ కాటి కోటేశ్వర దేవా లయం దేవాదాయ శాఖ ఆధీనంలో వెళ్లడంతో, ఈ కార్యక్ర˘మాన్ని దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించాలని అధికారులు ఏర్పాట్లు చేసుకున్నారు. చిల్లవారిపల్లె గ్రామంలో ఉన్న గుర్రాలు ఆభరణాలు తీసుకెళ్లేందుకు పోలీసులు దేవాదాయ శాఖ అధికారులు వెళ్ళగా వీటిని తీసుకెళ్లేందుకు వీలులేదని గ్రామస్తులు అడ్డగించారు. ఈ విషయం తెలుసుకున్న వెంటనే బుధవారం రాత్రి జిల్లా ఎస్పీ వి.రత్న వెంటనే గ్రామానికి చేరుకొని సమీక్షించారు. అనంతరం జిల్లా కలెక్టర్ చేతన్ ఆర్డీవో మహేష్ కూడా గ్రామానికి వచ్చి రాత్రంతా గ్రామస్తులతో సంప్రదింపులు జరిపి ఈ ఉత్సవాలు ప్రశాంతంగా జరిగే విధంగా అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామస్తులతో ఒప్పించి అక్కడ ఉన్న విగ్రహాలు ఆభరణాలు క్షేత్రానికి తీసుకువెళ్లి పూజలు ప్రారంభించారు. దీంతో ఎటువంటి గొడవలు జరగకుండా ఈ కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించే విధంగా జిల్లా ఎస్పీ, కలెక్టర్, ఆర్డిఓ, ధర్మవరం పెనుగొండ డిఎస్పీలు, స్పెషల్ బ్రాంచ్, పోలీస్ అధికారులు, సిబ్బంది, రెవిన్యూ అధికారులు సమన్వయంతో కాడికోటేశ్వర ఉత్సవాలు ప్రశాంతంగా జరిగే విధంగా చర్యలు చేపట్టారు. దీంతో భక్తులు గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు.

## అభాగ్యలకు అన్న వితరణ కార్యక్రమం



**ధర్మవరం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 27:**

ధర్మవరం పట్టణంలో రజిని ట్రస్టు, రక్త బంధం ట్రస్ట్ ఆధ్వర్యంలో అనంతపురంకి చెందిన మహతి పుట్టినరోజు సందర్భంగా తరిమెల భాగ్యలక్ష్మి సహకారం తో ధర్మవరం రైల్వే స్టేషన్ చుట్టుపక్కల నిరాశ యాత్రీకులకు అన్నదానము చేయడం జరిగింది అని ట్రస్ట్ సభ్యులు, సమాజ సేవకులు జయశంకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో దాత ఉదయ్ కుమార్ మాట్లాడుతూ చిన్నారి పుట్టినరోజు సందర్భంగా అన్నదానం చేయడం జరిగింది అని, అభాగ్యులకు అన్నదానం చేయడం గొప్పదానం అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు చేయడం చాలా సంతోషంగా ఉంది అని తెలిపారు. మన ఇంట్లో జరిగే ఫంక్షన్లకు కానీ వర్ధంతి కానీ, మనకు ఉన్నదాంట్లో కొంతైనా పేదవారికి పంచడం చాలా సంతోషకరమని తెలియజేశారు. అన్నదానము రక్తదానం చేయాలనుకున్నవాళ్లు సెల్ నెంబర్ 9391553146 లేదా 9731135903 ఫోన్ నెంబర్ సంప్రదించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు జయ ప్రకాష్ నాగరాజు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## డయాలసిస్ సెంటర్ ఆధునీకరణ కొరకు తమ వంతు సహాయం

### జననీ చారిటబుల్ ట్రస్టుకు రూ.50,000 ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి కి అందజేసిన షేక్ నాయబ్ రసూల్ (బడే)

**సి యస్ పురం, స్వర్ణసాగరం, ఫిబ్రవరి 27:**



కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రిలోని లో ఫ్లోరైడ్ బాధితుల సహాయార్థం డయాలసిస్ సెంటర్ ఆధునీకరణ కొరకు జననీ చారిటబుల్ ట్రస్ట్ కు రూ . 50,000 లను కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కి సి యస్ పురం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కోవిలంపాడు గ్రామమునకు చెందిన (మహారాష్ట్ర లో చంద్రపూర్ ) షేక్ నాయబ్ రసూల్ (బడే) అందజేశారు. ఈ సందర్భంగా కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రికి దాతలు ముందుకు వచ్చి తమ వంతు సహాయం చేయడం అభినందనీయమని తెలిపారు. ఈ సందర్భంగా షేక్ నాయబ్ రసూల్ మాట్లాడుతూ కనిగిరి ప్రభుత్వాసుపత్రిలో అన్ని విభాగాలకు చెందిన వైద్యము పూర్తిస్థాయిలో అందుబాటులోకి తేవడమే లక్ష్యంగా పనిచేస్తున్న కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ ప్రకాశం జిల్లా కార్యదర్శి షేక్ నాయబ్ రసూల్, ఒంగోలు పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి షేక్ రజ్జాబ్ బాషా, రిటైర్డ్ ఉపాధ్యాయులు పీవీ కృష్ణమోహన్, షేక్ ఖలీల్, వీరభద్రపురం తెలుగుదేశం పార్టీ నాయకులు నాయబ్ రసూల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్య చికిత్సలను అందించాలి

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఫైరోజా బేగం

**ధర్మవరం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 27:**



ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్య చికిత్సలను అందించే విధంగా వైద్యులు సిబ్బంది కృషి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఫైరోజ్ బేగం తెలిపారు. ఈ సందర్భంగా వారు ఆకస్మికంగా పట్టణంలోని సాయి నగర్, దుర్గా నగర్, కొత్తపేట, గాంధీ నగర్, శివానగర్లలో గల ప్రైమరీ హెల్త్ సెంటర్లను తనిఖీ చేశారు. తదుపరి పలు రికార్డులను, హాజరు పట్టికను వారు పరిశీలించారు. తదుపరి వారు మాట్లాడుతూ ఎన్ సి డి సి డి సర్వేలపై నూరు శాతం పూర్తిగా సకాలంలో చేయాలని తెలిపారు. ఎమర్జెన్సీ రికార్డ్స్ ను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని మందుల స్టాక్ రికార్డ్స్, వ్యాధి నిరోధక టీకాల నిల్వల పై శ్రద్ధ కనపరచాలని తెలిపారు. అక్కడకు వచ్చిన రోగులతో వైద్య చికిత్సల పట్ల ఆరా తీశారు. రోగులకు వైద్యం అందించుటలో నిర్లక్ష్యం వహించినచో కఠిన చర్యలు తప్పవని కూడా వారు హెచ్చరించారు. సమయపాలన, విధులను సేవాభావంతో నిర్వర్తించుట, ఆయా అర్బన్ హెల్త్ సెంటర్లు మంచి గుర్తింపు తెచ్చేలా, సమన్వయంతో అధికారులు సిబ్బంది పనిచేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్. సెల్వియా సాల్మన్, మెడికల్ ఆఫీసర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాలకు ఆర్థిక విరాళం



**స్వర్ణ సాగరం-శ్రీకాళహస్తి**

శ్రీకాళహస్తిలో జరుగుతున్న మహా శివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాల నిర్వహణకు శ్రీకాళహస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖ గురువారం రూ.3 లక్షల ఆర్థిక విరాళాన్ని అందజేసింది. ఆ మొత్తాన్ని ఆ శాఖా మేనేజర్ పి. పయని కుమార్ చెక్కు రూపంలో ఈవో బాపిరెడ్డికి అందజేశారు. ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలకు ఖర్చు చేయాల్సిందిగా సూచించారు. ప్రతి ఏటా నిర్వహించే శివరాత్రి ఉత్సవాలకు బ్యాంకు తరపున ఆర్థిక సాయం అందించడం ఆనందంగా ఉందని మేనేజర్ పయని కుమార్ తెలిపారు.

## చెత్త నుండి సంపద కేంద్రాలను సందర్శించిన ఈ ఓ ఆర్ డి





**స్వర్ణసాగరం బైరెడ్డిపల్లి ఫిబ్రవరి 27:-**

చిత్తూరు జిల్లా బైరెడ్డిపల్లి మండలంలోని గంగినాయన పల్లి గొల్ల చీమలపల్లి ఆలపల్లి ఖమ్మం పల్లి టిగడ్డూరు తీర్థం దేవదొడ్డి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ఎస్ డబ్ల్యూ బి సి కేంద్రాలను ఆకస్మిక తనిఖీ నిర్వహించిన పి ఆర్ అండ్ ఆర్ డి టి జి ప్రసాద్ గురువారం నిర్వహించి పంచాయతీ సెక్రటరీల కు తగిన సూచనలు సలహాలు అందించారు గ్రామాల్లో చెత్త సేకరణ ఉదయం ఎనిమిది గంటలకు ఆదేశించారు అంతేకాకుండా చెత్త నుండి సంపద వచ్చే విధంగా చర్యలు చేపట్టి అధిక చత్తర సేకరించి సేంద్రియ ఎరువుగా మార్చి రైతులకు ఉపయోగపడేలా చూడాలని ప్రసాద్ పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఆయా పంచాయతీల కార్యదర్శి మండల కోఆర్డినేటర్ సురేష్ బాబు పాల్గొన్నారు.

## పి.ఎం.డి.ఎస్ పంటలతో నేలకు సారం





**అమరాపురం స్వర్ణ సాగరం ఫిబ్రవరి 27**

ప్రకృతి వ్యవసాయ శాఖ శ్రీ సత్యసాయి జిల్లా డి.పి.ఎం. లక్ష్మణ్ నాయక్ ఆదేశాల మేరకు.పి.ఎం.డి.ఎస్ పంటలతో రైతులు మెరుగైన లాభాలు పొందడమే కాకుండా నేలలో సేంద్రీయ కర్బన శాతం పెరుగుదళ ఈ పి.ఎం.డి.ఎస్ పంటలకు ఉంది అని ప్రకృతి వ్యవసాయ డివిజన్ ఇంచార్జ్ రమేష్ తెలియచేసారు. స్థానిక అమరాపురం మండలం లో గల వలస గ్రామంలో ప్రకృతి వ్యవసాయ రైతు బసవరాజు, పి.ఎం.డి.ఎస్ లో సాగు చేస్తున్న పొలాలను డివిజన్ ఇంచార్జ్ రమేష్ యూనిట్ ఇంచార్జ్ సి. దేవిరమ్మ, సిభంది ఐసీఆర్పీ మంజుల, ఎన్ ఎఫ్ ఐ రోహిత్, గురువారం రోజున పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయ సిభందిమాట్లాడుతూ బీడు భూములలో కంది, అలసంద, సజ్జ, ఆముదం, అనుములు వంటి ప్రధాన పంటలు వేసి వీటిటో పాటు ఇరవై ఐదు రకాల జీవవైవిధ్య పంటల విత్తనాలను రైతులతో వేయించారు పి.ఎం.డి.ఎస్. పంటల ద్వారానే నేల సారవంతం అవుతుంది అని తద్వారా వచ్చే ఖరీఫ్ కాలంలో రైతులు సాగు చేసే పంటలలో దిగుబడి బాగా వచ్చి రైతులు అధిక లాభాలు పొందుతారని ఈ ఒక్క పి.ఎం.డి.ఎస్ పంటల విధానాన్ని మడకశిర డివిజన్ పరిధిలో గల ఐదు మండలాలలో విరివిగా ప్రకృతి వ్యవసాయ రైతులు అవలంబిస్తారని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఎ ఓ మంజునాథ్ , యూనిట్ ఇంచార్జ్ దేవిరమ్మ, మంజుల, ఎన్ ఎఫ్ ఐ రోహత్ పాల్గొన్నారు.

## అబ్బురపరిచిన నాట్య ప్రదర్శన

**ధర్మవరం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 26:**



ధర్మవరం పట్టణములోని శివానగర్లో గల బ్రహ్మంగారి ఆలయంలో శివరాత్రి కళ్యాణ్ ఉత్సవం సందర్భంగా పట్టణములోని శ్రీ లలిత నాట్య కళానికేతన్ విద్యార్థులు నిర్వహించిన నాట్య ప్రదర్శన అందరినీ అబ్బుర పరిచిందని గురువు బాబు బాలాజీ రామ లాలీత్య తెలిపారు. దాదాపు 20 మందికి పైగా ఈ నాట్య ప్రదర్శన చేసిన తీరు భక్తాదులను విశేషంగా ఆకట్టుకుంది. అనంతరం ఆలయ కమిటీ అధ్యక్షులు ఓబులేసు మాట్లాడుతూ ఈనాట్య ప్రదర్శన ఎంతో సంతోషదాయకమని, హిందూ సంస్కృతి సాంప్రదాయాలను ముందు తరాలకు అందించడం శుభదాయకమని తెలిపారు. తదుపరి చిన్నారులకు బహుమతులను పంపిణీ చేస్తూ, గురువులను ఆలయం తరఫున ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తాదులు పాల్గొన్నారు.

## అన్నా క్యాంటీన్ ద్వారా నాణ్యత గల భోజనమును అందించండి

### మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్

**ధర్మవరం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 27:**



ధర్మవరం పట్టణములో ఉన్నటువంటి రెండు అన్నా క్యాంటీన్లలో పేద ప్రజలకు నాణ్యత గల భోజనమును, అల్పాహారమును తప్పక అందించాలని మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని అన్నా క్యాంటీన్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తదుపరి అన్నా క్యాంటీన్ లో ఉన్నటువంటి పదార్థాలను వారు పరిశీలించారు. అల్పాహారం నాణ్యతగా ఉందా? లేదా? అని కూడా రుచి చూశా రు. మున్సిపల్ ఆఫీస్ ద్వారా వాటర్ సక్రమంగా పంపిణీ అవుతోందా? లేదా? అని అడిగి తెలుసుకున్నారు. శానిటేషన్ విషయంలో అన్నా క్యాంటీన్ సిబ్బంది శుభ్రంగా ఉంచే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. అనంతరం క్యాంటీన్లో టిఫిన్ తింటున్న వ్యక్తులతో నేరుగా మాట్లాడి, నాణ్యత ఎలా ఉంది? అన్న విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఇన్స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## రబీ సీజన్లో సాగు చేసిన ప్రతి పంట తప్పనిసరిగా నమోదు చేసుకోవాలి

### మండల వ్యవసాయ అధికారి బి. సంపత్ కుమార్

**సి యస్ పురం, స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 27:**

రబీ సీజన్లో సాగు చేసినటువంటి ప్రతి పంట తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి బి. సంపత్ కుమార్ తెలిపారు ఈరోజు చంద్రశేఖరపురం మండలంలోని కంభంపాడు పెద్దరాజు పాలెం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ముందుగా గ్రామంలో సాగు చేసినటువంటి పప్పు శనగ మరియు జొన్న పంటలను పరిశీలించారు జొన్న పంటలో తీసుకోవలసినటువంటి మేలైన యాజమాన్య పద్ధతులను గురించి రైతులకు వివరించడం జరిగింది. అనంతరం రైతులకు పంటలపై అవగాహన కొరకు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారి బి సంపత్ కుమార్ మాట్లాడుతూ పంట నమోదు ఈ కె వై సీ వేయుటకు చివరి తేదీ మార్చి 3 వ తేదీ ఆ లోపు సాగు చేసిన ప్రతి పంట పంట నమోదు చేయించుకుని పంట నమోదు చేసినటువంటి డీటెయిల్స్ ఒకసారి వెరిఫై చేసుకొని తంబు వేసి ధృవీకరించవలెనని రైతులకు తెలిపారు. అలాగే కంది పంట సాగు




చేసినటువంటి రైతులు రైతు సేవా కేంద్రం నందు సిఎం యాప్ నందు మద్దతు ధరకు అమ్ముకొనుటకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. అలాగే పీఎం కిసాన్ డబ్బులు పడేటటువంటి రైతులు అందరూ కూడా ఫార్మర్ రిజిస్ట్రేషన్ రైతు సేవా కేంద్రం నందు చేసుకోవాలని తెలిపారు, వ్యవసాయ అనుబంధ రంగాల నుండి ఏ పథకం రావాలన్నా కూడా తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసు కోవాలని తెలియజేశారు, ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య ఉన్న రైతులకు మాత్రమే పెట్టుబడి సాయం కింద ఇచ్చేటటువంటి పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, పంట నష్టపరిహారము, పం టల బీమా, పంట రుణాలు, వ్యవసాయ పని ముట్లపై సబ్సిడీ వర్తిస్తాయని తెలిపారు. రైతు గుర్తింపు సంఖ్య అనేది రైతు రిజిస్టరీ పోర్టల్ నందు రైతు వివరాలు నమోదు చేసిన తర్వాత భూమి గల ప్రతి రైతుకు కేటాయించబడి 11అంకెల ప్రత్యేక గుర్తింపు సంఖ్య అని తెలిపారు. కావున రైతులు ఆధార్ నెంబరు, ఆధారు నెంబర్ కు లింక్ అయినటువంటి ఫోను నెంబరు మరియు పట్టాదారు పాస్ పుస్తకం లేదా 1 బి తీసుకొని మీకు దగ్గరలో గల రైతు సేవా కేంద్రం దగ్గరకు వెళ్ళినట్లయితే ఫార్మర్ రిజిస్టరీ పోర్టల్ నందు రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం రైతులు అధికారులు ఫార్మర్ రిజిస్టరీ గురించి ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ఎం. రవి రాజశేఖర్, ఐ. అఖిల్ బాబు గ్రామంలోని రైతులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి వేడుకలలో దుగ్గిరెడ్డి సుబ్బమ్మ అన్నదాన సత్రంలో కూచిపూడి జానపద నృత్య ప్రదర్శన





భక్తులను ఆకట్టుకున్న జానపద నృత్యం

సి యస్ పురం, స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 27:

సిఎస్పురం మండలంలోని శ్రీ నారాయణ స్వామి దేవస్థానము నందు మహాశివరాత్రి వేడుకల సందర్భంగా దుగ్గిరెడ్డి సుబ్బమ్మ అన్నదాన సత్రంలో కమిటీ ఆధ్వర్యంలో వేలాదిమంది భక్తులు తిరుణాలకు వచ్చిన సందర్భముగా భోజనాలను ఏర్పాటు చేశారు. అనంతరం జాగారణ చేస్తున్న భక్తుల కోసం కూచిపూడి జానపద నృత్య ప్రదర్శన సాంస్కృతిక కార్యక్రమాలను భక్తులను ఎంతో ఆకట్టుకున్నాయి కూచిపూడి జానపద నృత్య కళాకారులు అద్భుతంగా ప్రదర్శించిన నటన భక్తులను ఆకట్టుకున్నాయి ఈ సందర్భంగా కళాకారులను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా వైసీపీ కార్యదర్శి ముత్యాల నారాయణరెడ్డి, శ్రీ నారాయణ స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ దుగ్గి రెడ్డి జయ రెడ్డి, అమడసాని బాల కేశవరెడ్డి, నీటి సంఘం అధ్యక్షులు డి మోహన్ రెడ్డి, వైస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాపరెడ్డి, అనికాలపల్లి సర్పంచ్ రాధాకృష్ణారెడ్డి, ముడియాల నారాయణరెడ్డి, సిద్దు వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## వెంకటేష్ కు మాతృ వియోగం



స్వర్ణ సాగరం-శ్రీకాళహస్తి

ప్రజాశక్తి శ్రీకాళహస్తి రూరల్ విలేకరి కావేరిపాకం వెంకటేష్ కు మాతృ వియోగం కలిగింది. ఆయన తల్లి కావేరిపాకం నీలమ్మ(78) గురువారం అనారోగ్యంతో ఆకస్మిక మృతి చెందారు. ఆమె మృతి పట్ల పలువురు పాత్రికేయులు, ప్రజాశక్తి కుటుంబ సభ్యులు, సీపీఎం, సీఐటీయూ నేతలు తమ ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని వ్యక్తం చేశారు. నీలమ్మ అంత్యక్రియలు శుక్రవారం ఉదయం పూసల వీధిలోని యూసఫ్ మసీదు వద్ద జరుగుతాయి.

## వైసిపి పార్టీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కు కృతజ్ఞతలు తెలుపుతున్న... జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు



స్వర్ణ సాగరం -శ్రీకాళహస్తి

వైసిపి పార్టీ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులైన తొట్టంబేడు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉన్నం వాసుదేవ నాయుడు, ఉమ్మడి జిల్లా వైసీపీ పార్టీ అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డిని గురువారం వారి నివాసం వద్ద కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ అధిష్టానం సూచనల మేరకు పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలియజేశారు. కష్టపడి పనిచేసిన వారికి పార్టీలో సరైన గుర్తింపు ఉంటుందని, నాయకులు కార్యకర్తలతో నిత్యం మమేకమవుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ రాబోవు ఎన్నికల్లో పార్టీ గెలుపు లక్ష్యంగా పనిచేస్తానని ఈ సందర్భంగా వారు తెలిపారు.

## పారిశుద్ధ్య కార్మికులకు మహాశివరాత్రి కానుక గా బోనస్ ఇవ్వాలి

భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు -కత్తి రవి డిమాండ్ శ్రీకాళహస్తి

స్వర్ణసారం- శ్రీకాళహస్తి



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని పారిశుద్ధ్య కార్మికులందరికీ ప్రత్యేకంగా బోనస్ ఇవ్వాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కత్తి రవి నేడు ప్రకటనలో డిమాండ్ చేశారు . దక్షిణ కైలాసి గా పేరు పొందిన శ్రీకాళహస్తి లో మహాశివరాత్రి ఉత్సవాలు చాలా ఘనంగా నిర్వహించుకుంటామని ఈ శివరాత్రి ఉత్సవాలు కు లక్షలాదిమంది భక్తులు వస్తుంటారని ఈ సందర్భంగా శ్రీకాళహస్తిని అత్యంత సుందరవదనంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత పారిశుద్ధ్య కార్మికుల దేనిని అందులో వారు అహర్నిశలు కృషి చేస్తూ ఎంతో సుందరంగా తీర్చిదిద్దుతున్నారని అన్నారు కాంట్రాక్ట్ కార్మికులు పర్మినెంట్ కార్మికులు అవుట్సోర్సింగ్ కార్మికుల అందరికీ శ్రీకాళహస్తి ఆలయ పాలకమండలి కార్మికుల ను గుర్తించి వారికి తగిన విధంగా బోనస్ లు ఇస్తున్నట్లు ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు . కార్మికుల కష్టాలను గుర్తించాలన్నారు దేవుని సన్నిధిలో సేవ చేయడం కార్మికులు తమ బాధ్యతగా పనిచేశారని ఆయన గుర్తు చేశారు కార్మికులకి తగిన విధంగా న్యాయం చేయకపోతే ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేయాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు.

## మహా శివరాత్రి సందర్భంగా జగత్ చాముండేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు

స్వర్ణ సాగరం,సూళ్లూరుపేట/తడ ఫిబ్రవరి 27 :

తడ మండలం కొండూరు గ్రామ పంచాయతీలో శ్రీ జగత్ చాముండేశ్వరి అమ్మవారి శక్తి పీఠం నూతన నిర్మాణం సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నెలవల సుబ్రహ్మణ్యం,అల్లుడు పార్థసారథి చేతుల మీదుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.భారత దేశంలో హిందువులకు దేవాలయాలు ముఖ్యం అని వ్యాఖ్యానించారు.నిత్యం రోజు ఏదో ఒక పని శ్రమ ఒత్తిడికి లోనై వుంటారు కాస్త దైవ దర్శనం కొరకు గుడి కి వెళ్లి ప్రశాంత వాతావరణంలో గడుపుతుంటారు కొంత మంది గుడిల పై వ్యతిరేక వ్యక్తులు ఆరోపణలు గతంలో ఇదే తరహాలో శ్రీ జగత్ చాముండేశ్వరి అమ్మవారి దేవాలయంపై పలువురు ఆరోపించిన విషయం విధితమే.సదరు వ్యాఖ్యలపై స్పందించిన మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మవారి శక్తి పీఠం గురువు చాలా భక్తి శ్రద్ధలతో అమ్మవారికి పూజలు నిర్వహిస్తూ సామరస్యంగా ఆరోపించిన వారి మనోభావాలు దెబ్బ తినకుండా సమయంను పాటిస్తూ ఆలయ



మర్యాదపూర్వకల మరియు గ్రామస్తులను మమేకం చేసుకుని శ్రీ జగత్ చాముండేశ్వరి అమ్మవారి ఆలయాన్ని పునర్ ప్రారంభిస్తున్న సందర్భంగా ఆహ్వానించారు అని ఎమ్మెల్యే కొనియాడారు.మాజీ ఎమ్మెల్యే నెలవల సుబ్రహ్మణ్యం చేతుల మీదుగా పేదలకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు అమ్మవారి ఆలయాన్ని ప్రతిష్టించడంతో గ్రామానికి మేలు జరుగుతుందని ఆలయ పీఠాధిపతి తెలిపారు.అమ్మ వారి ఆలయ నిర్మాణం చేపట్టేందుకు 8 సెంట్లు అమ్మవారి గుడి నిర్మాణానికి తమ వంతు ప్రభుత్వం చే స్థలమును అందించే ప్రయత్నం చేయాలంటూ ఆలయ అర్చకుడు కోరారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నేతలు దువ్వూరు శ్యాంసుందర్ రెడ్డి,బీసీ సెల్ అధ్యక్షులు వేమనబోయిన సుబ్రమణ్యం, కొండూరు గ్రామ పంచాయతీ సర్పంచ్,వాటంబేటి శ్రీలక్ష్మి వెంకటయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు

## వైభవం.. గౌరీ శంకర ....

# 'రథోత్సవం'

- జనసంద్రమైన మాడవీధులు.. భక్తుల ఆకలి, దప్పిక తీర్చిన దాతలు







స్వర్ణ సాగరం-శ్రీకాళహస్తి

'ఓం నమ:శివాయ'... 'హర హర మహదేవా శంభోశంకర'... అంటూ శివనామ స్మరణలతో చతుర్మాడ వీధులు మార్మోగాయి. 'జైజై మాతా... జగన్మాతా' అంటూ జ్ఞాన ప్రసూనాంబను భక్తులు స్తుతించారు. చతుర్మాడ వీధుల్లో ఏ నోట చూసినా ఉమామహేశ్వరుల నామస్మరణే. జయజయ ధ్వానాల మధ్య శివ, పార్వతుల రథాలు ముందుకు సాగాయి. శ్రీకాళహస్తీశ్వరాలయంలో మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని 7వ రోజైన గురువారం ఉదయం శ్రీకాళహస్తీశ్వరస్వామి, జ్ఞానప్రసూనాంబ అమ్మవారి రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. రథోత్సవం తిలకించడానికి వేలాది మంది భక్తులు తరలి వచ్చారు. ఉదయం 9గంటల నుంచే తేరువీధి, నెహ్రూవీధి, నగరివీధి, బజారువీధి భక్తులతో నిండిపోయాయి. సర్వాలంకార భూషితులైన గౌరీశంకరులు అలంకార మండపం నుంచి ఉదయం 10గంటలకే బయలుదేరి బిక్షాల గాలిగోపురం ముందు భాగాన ఉన్న రథాల వద్దకు చేరుకున్నారు. ఒక రథంపై గంగాదేవి సమేత శ్రీకాళహస్తీశ్వరుడు, మరో రథంపై శంకరుని దేవేరి జ్ఞానప్రసూనాంబ అమ్మవారు రథాలను అధిరోహించారు. రథాలపై ఆశీనులైన శ్రీకాళహస్తీశ్వరుడు, జ్ఞానప్రసూనాంబ అమ్మవారికి వేదపండితులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం 11.40గంటల ప్రాంతంలో స్వామివారి రథం బయలు దేరింది. స్వామివారి రథానికి ఉన్న మోకులను వందలాది మంది భక్తులు పట్టుకుని ముందుకు లాగారు. రథాన్ని లాగేందుకు భక్తులు పోటీ పడ్డారు. ఆకాశాన్ని తాకే విధంగా ఉన్న స్వామి వారి రథం ముందుకు కదలుతుంటే భక్తులందరూ శివనామస్మరణ చేశారు. తేరువీధి, నెహ్రూవీధి, నగరివీధి గుండా స్వామి వారి రథాన్ని భేరివారి మండపం వరకు మొదట లాగారు. ఆ తరువాత అమ్మవారి రథాన్ని ముందుకు కదలించారు. జ్ఞానప్రసూనాంబ అమ్మవారిని కీర్తిస్తూ భక్తులు రథాన్ని ముందుకు లాగుతూ వచ్చారు. అమ్మవారి రథం పెండ్లిమండపం వరకు తీసుకువచ్చి అక్కడ కొద్దిసేపు ఆపారు. ఆ తరువాత స్వామివారి రథాన్ని భేరివారి మండపం నుంచి బిక్షాల గాలిగోపురం వరకు తీసుకెళ్లారు. అనంతరం అమ్మవారి రథాన్ని నగరివీధి గుండా బిక్షాల గాలిగోపురం వరకు జయజయ ధ్వానాల మధ్య తీసుకువచ్చారు. రథోత్సవం మధ్యాహ్నం 3.30గంటల ప్రాంతంలో ముగిసింది. ఇక రథోత్సవం సందర్భంగా ఉప్పు, మిరియాలు చల్లుతూ భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. ఈ మిరియాలను తింటే కోర్కెలు తీరుతాయని భక్తుల విశ్వాసం. అదేవిధంగా రథాలు కదిలే మార్గంలో ఇసుక చల్లారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి, ఈవో బాపి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**ముక్కంటి క్షేత్రం భక్తజనసంద్రం**

శ్రీకాళహస్తి క్షేత్రంలో శ్రీకాళహస్తీశ్వరస్వామి, జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారు రథోత్సవం పురస్కరించుకుని వేలాది మంది తరలి వచ్చారు. పట్టణ వాసులతో పాటు పరిసర గ్రామాలకు చెందిన భక్తులు ఈ వేడుకలను తిలకించడానికి తరలి రావడంతో నాలుగు మాడవీధులు భక్తజన సంద్రంగా మారాయి. ఇక వందలాది మంది భక్తులు మాడవీధుల్లో మిద్దెల పైకి ఎక్కి రథోత్సవం తిలకించారు. ఓ వైపు ఎండ మాడి పోతున్నా లెక్క చేయకుండా భక్తులు రథోత్సవంలో పాల్గొన్నారు. కాగా రథోత్సవం సందర్భంగా పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. అనుమానిత వ్యక్తులపై నిఘా ఉంచారు. భక్తుల మధ్య తొక్కిసలాట జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. రథోత్సవం సందర్భంగా తెలుగు సంస్కృతిని చాటి చెప్పే విధంగా ప్రదర్శించిన వివిధ కళారూపాలు భక్తులను ఆకట్టుకున్నాయి. పలు చోట్ల చైన్ స్నాచర్లు తమ హస్త లాగవాన్ని ప్రదర్శించారు. రాథోత్సవంను తిలకించేందుకు వచ్చిన మహిళల మెడలో బంగారు గొలుసులను సందు చూసి కొట్టేశారు. తొట్టంబేడు మండలంలోని కంచనపల్లికి చెందిన సుభాషిణి అనే మహిళ మెడలో సుమారు 3 సవర్ల బంగారు గొలుసును గుర్తు తెలియని వ్యక్తి లాక్కొని వెళ్ళాడు. ఇలాంటి సంఘటనలు రథోత్సవంలో చాలానే జరిగాయి.

లి భక్తుల ఆకలి, దప్పిక తీర్చిన దాతలు రథోత్సవంలో పాల్గొన్న భక్తులకు పలు ధార్మిక, స్వచ్ఛంద సంస్థలు ఆకలి, దప్పికలను తీర్చాయి. పెద్ద ఎత్తున మజ్జిగ, నీరు, నిమ్మరసం, అన్నదానం చేసి భక్తులు అలసిపోకుండా ముందుకు సాగేలా సాయపడ్డాయి. యుటిఎఫ్ శ్రీకాళహస్తి డివిజన్ నేతల ఆధ్వర్యంలో భక్తులకు మజ్జిగ, అన్నదానం చేశారు. యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎస్ నాయుడు, జిల్లా సహాధ్యక్షురాలు ఈ గీతమ్మ, కోశాధికారి కే మోహన్ బాబు, పూర్వ రాష్ట్ర కార్యదర్శి గుణశేఖర్ రెడ్డి, జిల్లా పూర్వసహాధ్యక్షులు సూర్య ప్రకాష్, జిల్లా సీనియర్ నాయకులు జి శ్రీనివాసులు, ఎం దామోదరం శెట్టి, వయ్యాల మధు, జిల్లా కార్యదర్శులు సి వెంకటకృష్ణ, ఓ విజయ కుమార్, వై విజయశ్రీ, ఏ హేమాం బరధరరావు, తదితరులు పాల్గొన్నారు.





## సాయి నాసిక వేణు గానామృతం

ప్రశంసలందకున్న సాయి

స్వర్ణ సాగరం- శ్రీకాళహస్తి.



మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్థానిక ధూర్జటి కళా ప్రాంగణంలో జరుగుతున్న సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకుంటున్నాయి. బుధవారం రాత్రి మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని సాయి హేమంత్ కృష్ణ నాసికంతో చేసిన వేణు గానామృతం భక్తులను ఎంతో ఆకట్టుకుంది. నాసికకంతో వేణువు ఊది ఆలపించిన భక్తి గీతాలు విని భక్తులు తరించి పోయారు. సాయి హేమంత్ కృష్ణకు నాసిక బ్రహ్మ అనే బిరుదు కూడా ఉంది. ప్రదర్శన అనంతరం నిర్వాహకులు ఆయన్ను ప్రశంసా పత్రం అందజేసి సత్కరించారు.

## శివుని దర్శించుకున్న రామేశ్వరం ఎమ్మెల్యే



స్వర్ణ సాగరం-శ్రీకాళహస్తి

రామేశ్వరం ఎమ్మెల్యే ముత్తు రామలింగం గురువారం శ్రీకాళహస్తీశ్వరాలయానికి విచ్చేశారు. వీరికి మాజీ ట్రస్ట్ బోర్డు సభ్యులు మున్నా, బుల్లెట్ జయశ్యామ్ సాంప్రదాయ స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. స్వామి అమ్మ వార్లను దర్శించుకున్నారు. అనంతరం గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వేద పండితులు ఆశీర్వచనాలు పలికి ముక్కంటి తీర్థ ప్రసాదాలు, జ్ఞాపికలు అందజేశారు.

# నన్నే కాదు నాకు పుట్టబోయే పిల్లల్ని కూడా వదల్లేదు, ఎందుకింత ద్వేషం..



ప్రేమకు కులమతాలతో పట్టింపు లేదు. అది కేవలం హృదయాల్ని తాకుతుంది. మనసుల్ని ఒక్కటి చేస్తుంది. సమాజం విధించిన కట్టుబాట్లను కాదనుకుని మనసు మాట విని పెళ్లి చేసుకున్నవారికి సూటిపోటి మాటలు తప్పడం లేదు. ఈ విషయంలో ఇప్పటికీ విమర్శలు ఎదుర్కొంటునే ఉన్నానంటోంది హీరోయిన్ ప్రియమణి ఈమె 2017లో ప్రియుడు ముస్తఫ రాజ్‌ను పెళ్లి చేసుకుంది. అప్పటి నుంచి ఇప్పటివరకు తనపై ట్రోలింగ్ జరుగుతూనే ఉందని చెప్తోంది. సంతోషాన్ని పంచుకుందామనుకుంటే.. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ప్రియమణి మాట్లాడుతూ.. నేను నా సంతోషకర క్షణాలను అభిమానులతో పంచుకుంటూ ఉంటాను. అలా నా ఎంగేజ్‌మెంట్ విషయాన్ని ఓ రోజు సోషల్ మీడియాలో వెల్లడించాను. విచిత్రంగా చాలామందికి మా జంటపై విపరీతమైన అనుమానాలు పుట్టుకొచ్చాయి. అతడు నన్ను మతం మార్పిడికి ఒత్తిడి తెస్తాడని ఏవేవో ఊహించుకుని మాపై విషం కక్కారు. జనాలు ఎంతదూరం వెళ్లారంటే.. రేపు మాకు పుట్టబోయే పిల్లలు ఐసిస్‌లో చేరతారని కామెంట్లు చేశారు.

**ఇప్పటికీ అంతే..**

నేను సినిమా ఇండస్ట్రీకి చెందిన వ్యక్తిని అయినంతమాత్రాన మీ నోటికి ఏదొస్తే అది అనేస్తారా? అసలు సంబంధం లేని వ్యక్తుల్ని కూడా విమర్శిస్తారా? ఆ ట్రోలింగ్ వల్ల రెండు, మూడు రోజులపాటు నేను మనిషిని కాలేకపోయాను. ఇప్పటికీ నా భర్తతో కలిసి దిగిన ఫోటోను షేర్ చేస్తే చాలు.. పదిలో తొమ్మిది కామెంట్లు మతం లేదా కులం గురించే ఉంటాయి అని చెప్పుకొచ్చింది. ఇకపోతే ప్రియమణి చివరగా ఆఫీసర్ ఆన్ డ్యూటీ అనే మలయాళ సినిమాలో కనిపించింది. ప్రస్తుతం విజయ్ జన నాయగన్ మూవీ చేస్తోంది. అలాగే ద ఫ్యామిలీ మ్యాన్ 3లో నటిస్తోంది.



# సల్మాన్ ఖాన్ 'సికందర్' టీజర్ రిలీజ్

కోలీవుడ్ దిగ్గజ దర్శకుడు ఏఆర్ మురుగదాస్, బాలీవుడ్ కండల వీరుడు సల్మాన్ ఖాన్ కాంబోలో వస్తున్న తాజా చిత్రం 'సికందర్' జై హో సినిమా తర్వాత ఏఆర్ మురుగదాస్, సల్మాన్ ఖాన్ కాంబోలో ఈ సినిమా రానుండడంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమాను రంజాన్ కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. ఇప్పటికే మూవీ నుంచి గ్లింప్స్‌ను వదిలిన చిత్రబృందం తాజాగా టీజర్‌ను వదిలింది. "నాన్నమ్మ అతడికి సికందర్ అని పేరు పెట్టింది. తాత ఏమో సంజయ్ అని పెట్టాడు. కానీ ప్రజలు మాత్రం అతడిని రాజాసాబ్ అని పిలుస్తారు అంటూ టీజర్ మొదలైంది. ఈ టీజర్ చూస్తుంటే.. పొలిటికల్ బ్యాక్‌డ్రాప్‌లో రాబోతున్నట్లు తెలుస్తుంది. ఫుల్ యాక్షన్ ప్యాక్డ్‌గా సాగిన ఈ టీజర్‌ను మీరు చూసేయండి. ఇక ఈ సినిమాను నడియాద్వాలా గ్రాండ్‌సన్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై సాజిద్ నడియాద్వాలా నిర్మిస్తున్నారు. రష్మిక మందన్నా కథానాయికగా నటిస్తుండగా.. ఈ చిత్రంలో సత్యరాజ్ విలన్‌గా నటిస్తున్నాడు.



# ఇలాంటి పాత్రల్లో మెప్పిస్తుందా?

పూజా హెగ్డే హీరోయిన్‌గా అరంగేట్రం చేసి దశాబ్దం దాటింది. కానీ ఇన్నేళ్లు గడిచినా ఆమెను ఒక గ్లామర్ హీరోయిన్‌గానే చూస్తున్నారు. ఆమె నటనకు ప్రాధాన్యం ఉన్న పాత్రలు చేసింది తక్కువ. 'అరవింద సమేత' లాంటి కొన్ని చిత్రాల్లో మాత్రమే కొంత నటనకు ప్రాధాన్యం లభించింది. అలాంటి పాత్రల్లోనూ ఆమె గ్లామరే హైలైట్ అయింది తప్ప.. నటన గురించి పెద్దగా మాట్లాడుకోలేదు. అందం కోణంలో తప్ప నటన కోసం చూడని కొద్దిమంది హీరోయిన్లలో పూజా ఒకరని చెప్పాలి. అలాంటి హీరోయిన్లను డీగ్లామరస్, పెయిన్ ఫుల్ క్యారెక్టర్లలో చూడడానికి ప్రేక్షకులు ఇష్టపడరు కూడా. గతంలో కాజల్ అగర్వాల్ కూడా ఈ కోవకే చెందేది. ఐతే పూజా కెరీర్లో తొలిసారిగా డీగ్లామరస్ రోల్ చేయబోతోందని.. ఆమెను ఒక షాకింగ్ క్యారెక్టర్లో రాఘవ లారెన్స్ చూపించబోతున్నాడని వార్తలు వస్తున్నాయి. కాంచన సిరీస్‌లో నాలుగో సినిమా తీయడానికి రాఘవ లారెన్స్ రెడీ అవుతున్న సంగతి తెలిసిందే. ఇందులో పూజా హెగ్డేను కథానాయికగా ఎంచుకున్నాడు. ఆమె ఈ సినిమాలో చెవిటి–మూగ అమ్మాయిగా కనిపించబోతోందనే వార్త ఆశ్చర్యానికి గురిచేస్తోంది. పూజా లాంటి గ్లామర్ హీరోయిన్ ఇలాంటి పాత్ర చేయడం ఏంటి అని తన ఫ్యాన్స్ అవాక్కవుతున్నారు.




# జూన్ 20న నాగార్జున కుబేర మూవీ..

నాగార్జున, ధనుశ్ కీలక పాత్రల్లో నటిస్తోన్న చిత్రం కుబేర. ఈ సినిమాకు శేఖర్ కమ్ముల దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీలో నేషనల్ క్రష్ రష్మిక మందన్నా హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ ఏడాది సంక్రాంతికి ఈ సినిమా రిలీజవుతుందని భావించినా అలా జరగలేదు. ఈ సినిమా రిలీజ్ కోసం నాగార్జున ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో కుబేర టీమ్ విడుదల తేదీని ప్రకటించింది. ఈ మేరకు స్పెషల్ పోస్టర్‌ను రిలీజ్ చేసింది. ఈ పాన్ ఇండియా చిత్రాన్ని జూన్ 20న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. తాజాగా విడుదలైన పోస్టర్‌లో నాగార్జున్, ధనుశ్‌తో పాటు బాలీవుడ్ నటుడు జిమ్ షర్బ్ కూడా ఉన్నారు. ప్రస్తుతం ఈ పోస్టర్ నాగ్ అభిమానులను తెగ ఆకట్టుకుంటోంది. రష్మిక హీరోయిన్‌గా నటిస్తుండడంతో ఈ చిత్రంపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.